RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి




పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు.
20-10-2025(సోమవారం)దీపావళి సందర్భంగా తెలంగాణ పత్రిక కార్యాలయానికి సెలవు
21-10-2025(మంగళవారం)సంచిక వెలువడదు. పునః దర్శనం 22-10-2025

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :180 సోమవారం , అక్టోబర్ 20, 2025, పేజీలు -20 వెల :5/-

# శిక్షణ పొందిన సర్వేయర్లకు నియామక పత్రాలు

## మా ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని తొలగించి భూభారతి తెచ్చాం : రేవంత్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** శిక్షణ పొందిన సర్వేయర్లకు తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ నియామక పత్రాలుఅందజేశారు. ఈ సందర్భంగా గత కేసీఆర్ ప్రభుత్వం మీద సీఎం విమర్శలు గుప్పించారు. తెచ్చిన ధరణి చట్టం.. కొందరికి చుట్టంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 'ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని ఆధిపత్యం చెలాయించాలని చూశారు. గత ప్రభుత్వ ఓటమికి ప్రధాన కారణం ధరణి చట్టమే. అధికారంలోకి రాగానే ధరణి భూతాన్ని వదిలించాం. భూ సమస్యలు పరిష్కరించాలనే లైసెన్స్ సర్వేయర్లను - మిగతా2లో

# హైదరాబాద్ అభివృద్ధిపై నీళ్లు చల్లారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ఎయిర్‌పోర్ట్ మెట్రో ఎక్స్‌ప్రెస్ వే, మెట్రో రెండవ దశ ప్రణాళికలను పూర్తిగా పక్కన పెట్టి, హైదరాబాద్ నగర అభివృద్ధి పైన నీళ్లు చల్లారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తి చేస్తే రేవంత్‌రెడ్డి వచ్చాక రద్దు చేశారని అన్నారు. తనకు భూములు ఉన్నాయనే అనుమానంతో ఇలా చేశారని ఆరోపించారు. రాజేంద్రనగర్‌లో భూములున్నాయని సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు చేశారని, భూములు చూపితే రాసిస్తానని సబితా ఇంద్రారెడ్డి చెబుతున్నారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి బంపర్ ఆఫర్ ఇస్తున్నా.. భూములు ఎక్కడున్నాయో చూపాలని అన్నారు.కంపెనీలు, భవనాలు తనవే అని చెబుతూ రెండేళ్లుగా జల్లెడ పడుతున్నారని చెప్పారు.

# గత ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించలేదు

## సదర్ ఉత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి తలపాగా లుక్స్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పదేళ్ల అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం.. సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించలేదని సీఎం రేవంత్‌రెడ్డి. కాంగ్రెస్ వచ్చాక సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించిందని సీఎం తెలిపారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో సదర్ ఉత్సవాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో స్టేషన్‌లో బుల్లెట్ కలకలం



వివరాలు2లో

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: మంత్రి కోమటి రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కో దీపాన్ని వెలిగిస్తూ చీకటిని తరిమేసిన ట్టుగానే..మనుషుల్లో అజ్ఞానమనే చీకటిని తొలగిస్తూ. .జ్ఞాన వెలుగులు నింపే దీపాల పండుగ దీపావళి" అని మంత్రి పేర్కొన్నారు.ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ,ఆ లక్ష్మీదేవి కృపాకటా క్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు , సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో -మిగతా2లో

# నో కింగ్స్ పేరిట ట్రంప్‌కు వ్యతిరేకంగా భారీ నిరసనలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా శనివారం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. న్యూయార్క్ నుండి శాన్‌ఫ్రాన్సిస్కో వరకు 50 రాష్ట్రాల్లో 2,500 పైగా ప్రదర్శనలు జరిగాయి. నగరాలు, పట్టణాల్లోని వీధులు, పార్కులు, బహిరంగ ప్రదేశాలు ఆందోళనకారులతో నిండిపోయాయి. జూన్‌లో జరిగిన ఆందోళనల కంటే ఎక్కువగా లక్షలాది అమెరికన్లు ఈ ప్రదర్శనల్లో పాల్గొని రికార్డు సృష్టించారు. అమెరికాలో రాజులు, సింహాసనాలు, కిరీటాలు లేవు అంటూ ట్రంప్‌ను ఉద్దేశించి నినాదాలు చేశారు. లేబర్ యూనియన్లు, ఇండివిజిబుల్ , ఎఎఫ్‌టి, మూవ్ ఆన్ , ఎస్ఇఐవి, ఎసిఎల్‌యు వంటి సంస్థలు ఈ ఆందోళనలకు నాయకత్వం వహించాయి. ప్రజాస్వామ్యాన్ని, వలసదారుల హక్కులను కాపాడాలని ఆందోళనాకారులు డిమాండ్ చేశారు..ప్రభుత్వం షట్‌డౌన్‌తో ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఉద్యోగులకు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకి సంభందించిన పనులకు అంతరాయం ఏర్పడింది. అక్రమ వలదారులు పేరు చెప్పి ప్రముఖ పట్టనాల్లో నేషనల్ గార్డులను ట్రంప్ మోహరించారు. అంతేకాదు చారిత్రాత్మక నగరం చికాగోను హత్యల నగరం అని హేళన చేశారు..దీంతో ప్రజల్లో ఆగ్రహం పెల్లుబీకింది. దేశ రాజధాని వాషింగ్టన్ డీసి లోని నేషనల్ మాల్ వద్ద జరిగిన శాంతియుత ప్రదర్శనలో దాదాపు లక్ష మంది ప్రజలు పాల్గొన్నారు. దీనిలో ప్రముఖ సోషలిస్టు బెర్ని స్టాండర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ట్రంప్ ప్రజల ఆరోగ్య సేవలను నిలిపేయడం తగద న్నారు. -మిగతా2లో

## చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు..

•భారీగా నగదు స్వాధీనం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఏ చెక్ పోస్టులపై ఏసీబీ అధికారులు ఆదివారం మెరుపు దాడులు నిర్వహించారు.సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి ఆదిలాబాద్, కామారెడ్డి, కొమరం భీం జిల్లాల్లోని చెక్ పోస్టులపై ఏసీబీ అధికారులు దాడులు చేసి.. సోదాలు చేపట్టారు. సంగారెడ్డి జిల్లాలోని చిరాగ్‌పల్లి మండలం మాడ్గిలోని అంతరాష్ట్ర ఆర్టీఏ చెక్ పోస్టుపై గత అర్ధరాత్రి ఏసీబీ అధికారుల దాడి చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌లో ఏసీబీ సోదాలు -మిగతా2లో

## మావోలతో సంబంధాలు తెంచుకోండి..

నాయకులకు బండి సంజయ్ వార్నింగ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మావోయిస్టులతో సంబంధాలు ఉన్న వారు, మద్దతు ఇస్తున్న వారు వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హితవు హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మావోయిస్టుల నిర్మూలనతో పాటు అవినీతి, నేర, ఉగ్రవాద సంబంధాల నెట్ వర్క్‌ను వెలికి తీసి బయట -మిగతా2లో

## జేఈఈ మెయిన్ పరీక్షల షెడ్యూల్ విడుదల




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**జేఈఈ మెయిన్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ పరీక్షలు జనవరి, ఏప్రిల్‌లో రెండు సెషన్‌లో జరుగనున్నాయి. తొలి సెషన్ జనవరి 21 నుంచి 30 మధ్య జరుగనుండగా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. అభ్యర్థులుjeemain.nta.nic.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పింది. ఏప్రిల్ ఒకటి నుంచి 10 మధ్య రెండో సెషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. అయితే, పరీక్షలకు సంబంధించిన -2లో

## దీపావళి ఎఫెక్ట్..ఢిల్లీలో తగ్గిన గాలి నాణ్యత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దీపావళికి ముందు దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ పడిపోతుంది. ఐదు రోజులుగా గాలి నాణ్యత క్షీణిస్తోంది. వికాస్‌పురి ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ 238గా నమోదైంది. దీంతో వికాస్‌పురి ప్రజలు ఇళ్లు వదిలి బయటకు రాని పరిస్థితి ఏర్పడింది.అలాగే అక్షరధామ్ ప్రాంతంలో వాయు నాణ్యత 426గా నమోదు అయ్యింది. ఈ సీజన్‌లో నగరంలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ -మిగతా2లో

## 26 లక్షల దీపాలతో అయోధ్య ప్రపంచ రికార్డు

-హారతి, రథం ఊరేగింపు -33,000 మంది వలంటీర్లు
-నిషాద్ బస్తీ, దేవ్కలి స్లమ్స్‌లో పర్యటించిన యోగి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రామజన్మభూమి అయోధ్య మరోసారి వెలిగిపోయింది. 9వ దీపోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం నాడు నిర్వహించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా 56 ఘాట్‌లలో 26 లక్షలకు పైగా దీపాలను వెలిగించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక, సాంకేతికతల మేళవింపుతో నిర్వహించిన -మిగతా2లో



## తెలంగాణలో మళ్లీ వానలు..!




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో రాగల మూడు నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. దాని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్ప-మిగతా2లో

## దోహా వేదికగా పాక్-ఆఫ్ఘాన్ మధ్య కుదిరిన ఒప్పందం



2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నైజం



## మెట్రో స్టేషన్‌లో బుల్లెట్ కలకలం

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుల్లెట్ కలకలం రేపింది. మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభించింది. బిహార్‌కు చెందిన మహమ్మద్ అనే యువకుడు ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అక్కడే అతడు ఫ్యాబ్రికేషన్ వర్క్ చేస్తున్నాడు. శనివారం రాత్రి మహమ్మద్ ఓ బ్యాగ్‌తో మూసాపేట మెట్రో స్టేషన్‌కు వచ్చాడు. సాధారణ స్కానింగ్‌లో భద్రతా సిబ్బంది తనిఖీలు చేయగా.. బీప్ శబ్దం వచ్చింది. మహమ్మద్ వద్ద అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది అప్రమత్తమయ్యారు. అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా.. 9 ఎంఎం బుల్లెట్ లభించింది. వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు మంత్రి కోమటి రెడ్డి

**-మొదటి పేజీ తరువాయి:** ఈ దీపావళి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలనీ,ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో ప్రతి ఇల్లు సకల శుభాలు, పాడి పంటలు,సిరిసంపదలతో, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలనీ ఆకాంక్షించారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు తమ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు పిల్లలు,పెద్దలు పటాకులు కాల్చేటప్పుడు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ.. ఈ దీపావళి పండుగ అత్యంత ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రాక్షస సంహారంతో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ పురస్కరించుకుని మరొక్కమారు ప్రజలకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మావోలతో సంబంధాలు తెంచుకోండి..

**-మొదటి పేజీ తరువాయి:** ఉగ్రవాద సంబంధాల నెట్ వర్క్‌ను వెలికి తీసి బయటపెట్టడానికి చర్యలు చేపట్టిన్నట్లు ఆయన ఆదివారం ట్వీట్ చేశారు. మావోలకు మద్దతునిస్తున్న వారు వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో గుట్టు బయటపడుతుందని ఆయన హెచ్చరించారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే వారు ఎవరైనా తప్పించుకోలేరని.. భద్రత విషయంలో కరుణ చూపకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్గత భద్రత విషయంలోనూ ముప్పు కలిగించే వారిని క్షమించేది లేదని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసే వారి వైపు నిలబడే వారు ఎవరైనా రాజీ లేదని తెలిపారు. రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి గొప్పగా మాట్లాడుతూ మావోలకు మద్దతు ఇస్తున్న నాయకులకు ఇదే తమ హెచ్చరిక అని ఆయన తెలిపారు.

## జేఈఈ మెయిన్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**-మొదటి పేజీ తరువాయి:** జేఈఈ మెయిన్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ పరీక్షలు జనవరి, ఏప్రిల్‌లో రెండు సెషన్‌లో జరుగనున్నాయి. తొలి సెషన్ జనవరి 21 నుంచి 30 మధ్య జరుగనుండగా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. అభ్యర్థులు jeemain.nta.nic.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పింది. ఏప్రిల్ ఒకటి నుంచి 10 మధ్య రెండో సెషన్ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. అయితే, పరీక్షలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను త్వరలోనే ప్రకటించనున్నది. అభ్యర్థులు ఎప్పటికప్పుడు www.nta.ac.in, jeemain.nta.nic.in అధికారిక వెబ్‌సైట్లను చెక్ చేస్తూ ఉండాలని.. అప్పుడే పరీక్షలకు సంబంధించిన వివరాలన్నీ తెలుసుకోవచ్చని ఎన్‌టీఏ డైరెక్టర్ పేర్కొన్నారు.

## దీపావళి ఎఫెక్ట్..ఢిల్లీలో తగ్గిన గాలి నాణ్యత

**-మొదటి పేజీ తరువాయి:** ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది. పెరుగుతున్న కాలుష్య స్థాయులను అరికట్టడానికి ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఈ ప్రాంతంలో వాయు నాణ్యత 269గా నమోదైనట్లు తెలిపారు.రాజధానిలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో తొమ్మిది ఇప్పటికే అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చినట్లు తెలిపారు. ఆనంద్ విహార్‌లో (389), వజీర్‌పూర్ (351), జహంగీర్‌పురి (310), ద్వారక (310) ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. చలిమంటలు, బాణాసంచా పేలుళ్లతో రానున్న రోజుల్లో వాయు కాలుష్యం మరింత పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు.

## దోహా వేదికగా పాక్-ఆఫ్ఘాన్ మధ్య కుదిరిన ఒప్పందం

**-మొదటి పేజీ తరువాయి:** ఎట్టకేలకు టర్కీ మధ్యవర్తిత్వంలో పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దోహాలో జరిగిన చర్చల సందర్భంగా వారం రోజుల భీకర సరిహద్దు ఘర్షణలను బ్రేక్ పడింది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని ఖతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆదివారం ప్రకటించింది. రాయిటర్స్ ప్రకారం.. కాల్పుల విరమణ సక్రమంగా అమలు చేసేలా చూసుకోవడానికి రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయని ఖతార్ తెలిపింది. సరిహద్దులో ఇటీవల జరిగిన పోరాటంలో అనేక మంది మరణించగా, వందలాది మంది గాయపడిన తర్వాత ఈ చర్చలు జరిగాయి.కాబూల్ ప్రతినిధి బృందానికి రక్షణ మంత్రి ముల్లా ముహమ్మద్ యాకూబ్ నాయకత్వం వహించారని, పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాలిబాన్ ప్రతినిధులతో చర్చలలో పాల్గొన్నారని ఆఫ్ఘన్ అధికారులు తెలిపారు.ఓకానీ.. ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ పాటిస్తుందా..? ఎప్పటి లాగానే విరమణను ఉల్లంఘిస్తుందా..? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన గంటల్లోనే దాన్ని ఉల్లంఘించింది. ఆఫ్ఘన్‌పై వైమానిక దాడులు జరిపి ముగ్గురు క్రికెటర్లను సైతం పొట్టనపెట్టుకుంది. దీంతో మరోవైపు తాలిబన్ సైన్యం ఆగ్రహానికి గురవుతోంది. పాక్ ఉల్లంఘణను తిప్పికొట్టేందుకు యత్నిస్తోంది.

# శిక్షణ పొందిన సర్వేయర్లకు నియామక పత్రాలు

**-మొదటి పేజీ తరువాయి:** భూ సమస్యలు పరిష్కరించాలనే లైసెన్స్ సర్వేయర్లను తీసుకొచ్చాం. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదు.. ఇచ్చినా పరీక్షలు పెట్టలేదు. ఒకవేళ పరీక్షలు పెట్టినా ప్రశ్నపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి. గత ప్రభుత్వ హయాంలో పునరావాస కేంద్రంగా ఉండేది. అధికారంలో రాగానే ని ప్రక్షాళన చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మేం ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టుల్లో కేసులు వేసి ఆపాలని చూశారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశాం.' అని సీఎం రేవంత్ తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఆ దిశగా ముందుకెళ్లేందుకు మీ సహకారం ఉండాలి. రైతే దేశానికి వెన్నెముక.. అలాంటి రైతుకు అండగా ఉండండి. తెలంగాణ అభివృద్ధిలో మీరు భాగస్వాములు కావాలి.' అని సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఎంపికైన సర్వేయర్లకు దిశానిర్దేశం చేశారు.

# నో కింగ్స్ పేరిట ట్రంప్‌కు వ్యతిరేకంగా భారీ నిరసనలు

**-మొదటి పేజీ తరువాయి:** ఇమ్మిగ్రేషన్ రైడ్స్‌తో వలస వచ్చినవారిపై క్రూరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజల ప్రదర్శనలను హేట్ అమెరికా అని రిపబ్లికన్లు అంటు న్నారని, అయితే ఇవి లవ్ అమెరికా ర్యాలీలని పేర్కొన్నా రు..అమెరికా ఎన్నటికీ నిరంకుశత్వాన్ని ఆమోదించదని తెలిపారు.. అమెరికా హౌస్ స్పీకర్ మైక్ జాక్సన్ ఈ ప్రదర్శనలు హమాస్‌కు మద్దతుగా జరిగాయని, దీని వెనక మార్క్సిస్టులు, ఆంటీఫాలు ఉన్నారని ఆరోపించారు..డెమోక్రాట్లు కూడా సంఘీభావం తెలిపారు.. బెర్లిన్ , రోమ్, పారిస్, స్వీడన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాల వద్ద నో కింగ్‌డేకి మద్దతుగా పలువురు నిరసన చేసి మద్దతు తెలిపారు.నో కింగ్స్ అంటే ఏంటి ? అధ్యక్షుడు ట్రంప్ 79 వ పుట్టిన రోజు సందర్భంగా జూన్ 14వ తేదీన వాషింగ్టన్ నేషనల్ మాల్ వద్ద భారీ ఎత్తున సైనిక ప్రదర్శనలు, ప్రత్యక్ష సంగీత కచేరీలను ఉత్సవంగా నిర్వహించారు. దీనికి సుమారు 375 కోట్లు ఖర్చు చేశారు. ఇది అలనాటి రాజుల పుట్టిన రోజుల వేడుకలను తలపించేదిగా ఉందని అనేక మంది విమర్శించారు.దీన్ని వ్యతిరేకిస్తూ 200 పైగా సంస్థలు ట్రంప్ వలస విధానాలను నిరసిస్తూ అదే రోజు ఆందోళనలకు పిలుపునిచ్చారు.. అలా ట్రంప్ పుట్టిన రోజు సందర్భంగా ఆవిర్భవించిందే నో కింగ్స్ డే ఆందోళనలు. రెండో విడతగా శనివారం నాడు ఆందోళనలు నిర్వహించారు. అమెరికా నియంతల పరిపాలనలో లేదని, ట్రంప్ రాజు కాదని ప్రజలదే అధికారమని అమెరికన్లు నిరసనలతో దేశమంతా హోరెత్తించారు..ఈ నిరసనలతో డెమోక్రాట్లు ఆందోళన చెందారు. దీంతో శనివారం ట్రంప్ మీడియాతో నేనే రాజును కాదు' అని చెప్పాల్సి వచ్చింది.

# చెక్‌పోస్టులపై ఏసీబీ దాడులు.. భారీగా నగదు స్వాధీనం

**-మొదటి పేజీ తరువాయి:** అదే విధంగా కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్‌పూర్ ఆర్టీవో చెక్ పోస్ట్‌లో సైతం ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఆ క్రమంలో బోరజ్ చెక్ పోస్టులో రూ.1, 26000 నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇక కొమురం బీమ్ జిల్లా వాంకిడి చెక్ పోస్ట్‌లో రూ.5,100 స్వాధీనం చేసుకున్నారు. నిర్మల్ జిల్లా బైంసా చెక్ పోస్టులో రూ. 3 వేల అక్రమ నగదు స్వాధీనం చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం పొందుర్తి ఆర్టీఏ చెక్ పాయింట్ వద్ద ఏసీబీ అదికారుల దాడులు చేశారు. చెక్ పోస్టుల వద్ద ప్రైవేటు వ్యక్తుల నుండి రూ. 51,300 నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీపావళి వేళ.. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వాహనదారులు రాక పోకలు సాగిస్తారు. ఈ నేపథ్యంలో అవినీతికి ఆస్కారం ఏర్పడే అవకాశం ఉందనే ఫిర్యాదులు వెల్లవెత్తాయి. దాంతో తెలంగాణ సరిహద్దు జిల్లాల్లోని ఆర్టీఏ చెక్ పోస్టులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ఆ క్రమంలో ఈ దాడులు చేపట్టారు.

# 26 లక్షల దీపాలతో అయోధ్య ప్రపంచ రికార్డు

**-మొదటి పేజీ తరువాయి:** రామజన్మభూమి అయోధ్య మరోసారి వెలిగిపోయింది. 9వ దీపోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం నాడు నిర్వహించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా 56 ఘాట్‌లలో 26 లక్షలకు పైగా దీపాలను వెలిగించారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక, సాంకేతికతల మేళవింపుతో నిర్వహించిన ఈ ఉత్సవంలో వేలాది మంది భక్తులు, వలంటీర్లు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ దీపోత్సవ్ ను ప్రారంభించడంతో ఒక్కసారిగా అయోధ్యలో సంబరాలు మిన్నంటాయి.

### హారతి, రథం ఊరేగింపు

అయోధ్యకు రాముడు తిరిగి వచ్చినప్పటి సంబరాలను గుర్తుచేసుకుంటూ శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణ వేషధారులకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హారతి ఇచ్చారు. సంప్రదాయకంగా పుష్పక విమాన్ రథాన్ని లాగారు. ఈ సందర్భంగా 2,100 మంది కళాకారులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ప్రత్యేక రామ్‌లీలా ప్రదర్శనకు ఐదు దేశాల నుంచి కళాకారులు విచ్చేశారు. ఈ ఉత్సవాలు రాత్రంతా ఎంతో కోలాహలంగా సాగనున్నాయి.

### 33,000 మంది వలంటీర్లు

డాక్టర్ రామ్ మనోహర్ లోహియా అవధ్ యూనివర్శిటీ సారథ్యంలో వేలాది మంది వలంటీర్లు సరయూ నది ఒడ్డున ఉన్న ఘాట్ల వెంబడి దీపాలను ఏర్పాటు చేశారు. ఏకకాలంలో దీపాలు వెలిగించేందుకు 33,000 మంది వలంటీర్లు ఇందులో పాల్గొన్నారు. 56 ఘాట్లకు దీపాలను పంపిణీ చేసినట్లు దీపోత్సవ్ నోడల్ అధికారి ప్రొఫెసర్ సంత్ శరణ్ మిశ్రా తెలిపారు. భారతీయుల విశ్వాసాలు, సంప్రదాయాలు, అంకితభావానికి దీపోత్సవ్ సంకేతమని, అయోధ్య వారసత్వాన్ని ప్రపంచానికి చాటేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ప్రతి వలంటీర్‌కు గర్వకారణమని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బిజేంద్ర సింగ్ తెలిపారు.

### నిషాద్ బస్తీ, దేవ్కలి స్లమ్స్‌లో పర్యటించిన యోగి

దీనికి ముందు, అయోధ్యలోని నిషాద్ బస్తీ, దేవ్కాలి స్లమ్ సెటిల్‌మెంట్స్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యటించారు. అక్కడి నివాసులతో సంభాషించారు. దీపాలు వెలిగించి స్వీట్లు పంచారు. పిల్లలకు ట్రోఫీలు అందజేశారు. సామాజిక సామరస్యం అనే థీమ్‌తో ఈ ఏడాది దీపోత్సవ్ నిర్వహించడం విశేషం. దీపోత్సవ్ సందర్భంగా ఉదయం హనుమాన్‌గర్హి మందిరాన్ని ముఖ్యమంత్రి దర్శించి.. రాష్ట్రం శాంతి, సౌభాగ్యాలతో వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ వానలు..

**-మొదటి పేజీ తరువాయి:** దాని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సోమ, మంగళవారాల్లో పలుచోట్లు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఖమ్మం, కొత్తగూడెంలో వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

# మావోయిస్టు నేత కట్టా రామచంద్రారెడ్డి అంత్యక్రియలు పూర్తి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కట్టా రామచంద్రారెడ్డి అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. తల్లిదండ్రులు, గ్రామస్థులు, కమ్యూనిస్ట్ నాయకులు కన్నీటిపర్యంతమై తుది వీడ్కోలు పలికారు. ఆయన అంత్య క్రియలకు భారీగా ప్రజా సంఘాలు, కవులు తరలివచ్చారు. గతనెల 22న ఛత్తీస్ గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలోని అబుజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో రామచంద్రారెడ్డి మరణించారు. ఈ క్రమంలోనే శనివారం స్వగ్రామం తీగలకుంట గ్రామానికి మృతదేహాన్ని తీసుకువచ్చారు. ఆదివారం బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో రామచంద్రారెడ్డి పని చేశారు. అనంతరం వరుకోల్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఈ క్రమంలోనే కమ్యూనిస్ట్ సిద్ధాంతాలు,




పోరాటాలపై ఆకర్షితుడై 1989లో నాటి పీపుల్స్‌వార్ తో ఏర్పడిన పరిచయంతో అజ్ఞాతంలోకి వెళ్లపోయారు. మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జరిగిన నక్సల్స్ ఉద్యమంలో ఈయన పాల్గొన్నారు. సాధారణ సభ్యుడిగా పీపుల్స్ వారిలో చేరి.. కేంద్ర కమిటీ సభ్యుడుగా ఉన్నత స్థాయికి ఎదిగారు. ఇటీవల అబుజ్ మాడ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రామచంద్రారెడ్డి కన్నుమూశారు. దాదాపు నెల రోజుల క్రితం ఎన్‌కౌంటర్ జరుగగా.. కట్టా మరణంపై అనుమానం ఉందని కుటుంబ సభ్యులు ఛత్తీస్‌గఢ్ హైకోర్టును ఆశ్రయించి రీపోస్ట్ మార్టం చేయాలని పిటిషన్ వేశారు. హైకోర్టు తీర్పు ఆలస్యం కావడంతో ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం అక్కడే రామచంద్రారెడ్డి అంత్యక్రియలు పూర్తి చేయాలనుకుంది. అయితే హైకోర్టు నిర్ణయం వెలువడే వరకు మృతదేహాన్ని భద్రపరచాలని సుప్రీంకోర్టును రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. దీంతో హైకోర్టు తీర్పు వచ్చే వరకు డెడ్ బాడీని కాపాడాలని అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రీ పోస్ట్ మార్టం అప్పీల్‌ను హైకోర్టు నిరాకరించడంతో నెల రోజుల తర్వాత స్వగ్రామానికి రామచంద్రారెడ్డి మృతదేహం తీసుకు వచ్చారు. ఆదివారం అశ్రునయనాల నడుమ ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

# క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ సర్కార్ : శేరి సతీష్ రెడ్డి





**కూకట్‌పల్లి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)**

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ తెలంగాణలో క్రీడా రంగాన్ని బాగా అభివృద్ధి చేసి క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్, విష్ ట్రీ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సెమీ క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్ ను శేరి సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత మత్తుకు బానిస కాకుండా క్రీడలకు దగ్గర అవ్వాలనే ధృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ఫూర్తితో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు అనునిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ యువతకీ క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ అన్నిరంగాల్లో యువతని భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని దేశ విదేశాల్లో రాణిస్తూ తెలంగాణకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ కల్చరల్ వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ వీ.రాజేష్ శంకర్ గౌడ్, విష్ ట్రీ ఫౌండర్ సాయిరెడ్డి, సోషల్ మీడియా వారియర్ శ్రీధర్ చారి, గిరినాయుడు, రామకృష్ణారెడ్డి, పెద్దసంఖ్యలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ బంద్ చేపట్టినా బీసీ జేఏసీ

**-42% శాతం రిజర్వేషన్ కల్పించాలి,**

**-రిజర్వేషన్ పేరుతో బీసీ లను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం,**

**జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 19,**





జహీరాబాద్ లో శనివారం చేపట్టినా బంద్ లో బీసీ జేఏసీ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42% శాతం రిజర్వేషన్ కల్పించాలని జహీరాబాద్ లో బీసీ జేఏసీ మరియు ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వం బీసీ లకు కేవలం ఓటు బ్యాంకుకి మాత్రం వాడుకొంటున్నారు అని, బీసీ జేఏసీ పెద్దలు అన్నారు. ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అందులో బీసీ లకు చట్ట సభలో 42%శాతం రిజర్వేషన్ కల్పించకపోతే రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు,రాస్తా రోకోలు చేస్తాము అని బీసి జేఏసీ వారు తెలిపారు. బంద్ నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు విద్య సంస్థలు మరియు వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేయడం జరిగింది.

# డిల్లీలో పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ గల్లీ లో డ్రామాలు ఆడుతున్నది

**-మండల భా రా స పార్టీ అధ్యక్షులు**

**డా. అజయ్ కుమార్**

**వాంకిడి, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-**





వాంకిడి మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ కు వాంకిడి మండల భా రా స పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ డా. అజయ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. డిల్లీలో పోరాడాల్సిన కాంగ్రెస్ గల్లీ లో డ్రామాలు ఆడుతుండటాన్ని ఆయన ఎద్దేవా చేశారు.చట్ట సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. బీసీల రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్, భాజపా లు కపట నాటకాలు ఆడు తున్నాయనని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు రెండు పార్టీలకు ఓట్ల ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలయ్యే వరకు భా రా స పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జబోరె పెంటు, మాజీ సర్పంచ్ బండే తుకారాం,యువ నాయకులు అశితోష్, అహ్మద్ పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో జాతీయ క్రీడలకు వేదికగా పటాన్చెరు..








**-క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలి..**

**-క్రీడల అభివృద్ధికి ఆధునిక మైదానాలు, అత్యాధునిక వసతులు..**

**-ఇక ప్రతి ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయ క్రీడలకు ఆతిథ్యం అందిస్తాం..**

**-పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక**

**ఘనంగా ముగిసిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడలు..**

**అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో..**

మహబూబ్ నగర్ జిల్లాకు ప్రథమ స్థానం.. ఖమ్మం జిల్లాకు రెండవ స్థానం.. నల్గొండ జిల్లాకు మూడవ స్థానం..వరంగల్ జిల్లాకు నాలుగవ స్థానం

అండర్ 14 కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ స్థానం మెదక్ జిల్లా ద్వితీయ స్థానం నల్గొండ జిల్లా మూడవ స్థానం రంగారెడ్డి జిల్లా4వ స్థానం మహబూబ్ నగర్ జిల్లా

**అండర్ 17 వాలీబాల్ బాలుర విభాగంలో**

ప్రథమ స్థానం ఖమ్మం జిల్లాద్వితీయ స్థానం వరంగల్ జిల్లా తృతీయ స్థానం రంగారెడ్డి జిల్లా నాల్గవ స్థానం మహబూబ్ నగర్ జిల్లా

క్రీడలకు, క్రీడాకారులకు కేంద్రంగా పటాన్చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వబోతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బాలుర, బాలికల కబడ్డీ మరియు అండర్ 17 బాలుర వాలీబాల్ విభాగం రాష్ట్ర స్థాయి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ముగిసాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి క్రీడాకారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వాలీబాల్ జాతీయ స్థాయి క్రీడాకారుడు కృష్ణంరాజుతోపాటు రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. సమిష్టి కృషితో రాష్ట్రస్థాయి క్రీడలను విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే లభించడం పటాన్చెరు నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడలకు సంపూర్ణ మద్దతు అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి కబడ్డీ జట్టులో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం పెరగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్ జిల్లాలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినందనీయుడు అన్నారు. కబడ్డీ క్రీడలో జాతీయస్థాయిలో మెదక్ జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించడం ప్రశంసనీయమన్నారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు నియోజకవర్గం నుండి కబడ్డీ క్రీడాకారులు సైతం జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని అభిలాషించారు. శనివారం సాయంత్రం వేలాదిమంది అభిమానుల మధ్య జరిగిన అండర్ 14 బాలుర కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో నల్లగొండ జిల్లా జట్టుపై మెదక్ జట్టు ఘన విజయం సాధించింది.. అండర్ 14 బాలికల కబడ్డీ ఫైనల్ మ్యాచ్ లో మహబూబ్ నగర్ జిల్లా జట్టు పైన ఖమ్మం జిల్లా జట్టు పైన ఘన విజయం సాధించింది. అండర్ 17 బాలుర వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ లో వరంగల్ జిల్లా జట్టు పైన ఖమ్మం జిల్లా జట్టు ఘన విజయం సాధించింది.

# బోధన్ పట్టణ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు



**తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 19.**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బోధన్ పట్టణ ప్రజలు మరియు గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దీపావళి పండగను పట్టణ ప్రజలు మరియు గ్రామ ప్రాంత ప్రజలందరూ కలిసి దీపావళి పండుగ జరుపుకోవాలని పట్టణ సీఐ వెంకటనారాయణ కోరారు బోధన్ పట్టణంలో గాని ఎక్కడైనా పేకాట అ దకూడదని ఒకవేళ పేకాట ఆడినట్లు తెలిస్తే పోలీసులు తప్పనిసరిగా వారిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరుగుతుంది కాబట్టి ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు టపాకాయలు కాల్చేటప్పుడు చిన్నపిల్లలు దూరంగా ఉండాలని పిల్లల తల్లిదండ్రులను దగ్గర ఉండి టపాకాయలు కాల్పించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ సూచించారు.

# బోధన్ హిందు వాహిని ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీతో నిరసన.



**తెలంగాణ దినపత్రిక అక్టోబర్ 19**

బోధన్ పట్టణ హిందువాహిని శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్ పై హత్య జరగడం జరిగింది అందుకు అంబేద్కర్ చౌరస్తాలో హిందువాహిని శాఖ నిరసనగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని జిల్లా సహ సంయోజక్ సుంకు శేఖర్ మాట్లాడుతూ రక్షణ శాఖ నిందితులను కఠినంగా శిక్షించాలని అదే విధంగా దేశంలో ఎలాంటి గొడవలు జరిగిన దాని మూలాలు నిజామాబాద్ ఇక బోధన్ లో ఉంటున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలలో పిఎఫ్ఐ, ఉగ్రవాదులు, దొంగ పాస్ పోర్ట్ లు, మన జిల్లాలో కలకలం రేపాయి కావున మైనారిటీ ఏరియా లలో రక్షణ శాఖ సిబ్బంది కాటన్ సెర్చ్ నిర్వహించి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని హిందూ వాహిని బోధన్ శాఖ విజ్ఞప్తి చేసింది. కార్యక్రమం లో హిందూ వాహిని కార్యకర్తలు: వాల్మీకి దీపక్, కల్దుర్కి శ్రీనివాస్, కందికట్ల భాస్కర్, విజయ్ సింగ్, గుంత శేఖర్, రవి, సతీష్, జల్లోల సతీష్, రాహుల్, లక్ష్మణ్, నవీన్, సతీష్, చరణ్, వాసు, దత్తు, హిందువాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టి ప్రమీదలు/ప్రభుత్వ పాఠశాలలో దీపావళి వేడుకలు



**రుద్రంగి అక్టోబర్ 19(తెలంగాణ ప్రతిక):**

పర్యావరణ పరిరక్షణకై దీపావళి రోజున మట్టి ప్రమీదలు వాడాలని రుద్రంగి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మి రెడ్డి విద్యార్థులకు సూచించారు.రుద్రంగి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో దీపావళి పండగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకై మట్టి ప్రమిదలను పోట్రి మాస్టర్ ఉప్పులూటి వినయ్ ప్రజాపతి చేత మట్టి ప్రమిదలను తయారు చేయు విధానన్నీ విద్యార్థులకు చూపిస్తూ నేర్పిస్తూ పర్యావరణ పరిరక్షణకై విద్యార్థులను భాగస్వామ్యాన్ని చేయడం జరిగిందని అన్నారు.విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు....



## మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి

మఠంపల్లి, అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారద్యంలో ఈనెల 25న సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగు జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు సక్రు నాయక్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 150ప్రవైట్ కంపినీలు, రెండు వేల నుండి ఐదు వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఈఅవకాశాన్ని సద్వినియాగం చేసుకొని నిరుద్యోగులు వారి బంగారు భవిష్యత్ కు దారులు వేసుకోవాలని ఆయన కోరారు.

## వర్ని మండల ఎస్ బి ఐ, బ్యాంక్ పిఎంజెజెబివై, పథకము బీమా పరిహారం అందజేసిన మేనేజర్.



తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 19.

నిజామాబాదు జిల్లా వర్ని మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్ అనే వ్యక్తి సహజంగా మరణించడం జరిగింది. మహ్మద్ గౌస్ వారి కుటుంబానికి సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ ఇచ్చిన అవగాహన చేయడం పిఎంజెజెబివై, పథకము చేయించడం జరిగింది.మహ్మద్ గౌస్ సతీమణి అయినా మహ్మద్ రైసా కి వర్ని ఎస్ బి ఐ బ్యాంకు నుండి 2,00,000 లక్షల భీమా పరిహారం మేనేజర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో వర్ని ఎస్ బి ఐ, బ్యాంకు మేనేజర్, కిషోర్ సార్, జలాల్ పూర్ సి ఎస్ పి, నవీన్ వర్ని సిఎఫ్ఎల్ కౌన్సిల్లర్స్ బి. అరుణ్ కుమార్, పి.వినయ్ కుమార్, టి బాబు. తదితరులు పాల్గొనడం జరిగింది.

## టీడీపీ నేత 'అట్లూరి' ఆధ్వర్యంలో జీహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

కూకట్‌పల్లి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)



తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకులు అట్లూరి దీపక్ చౌదరి ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికులకు ఆదివారం పెద్దసంఖ్యలో ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికుల సేవలు చాలా విలువైనవన్నారు. కరోనా వంటి విపత్కర సమయంలో సఫాయి కార్మికులు ప్రాణాలకు తెగించి పారిశుద్ధ్య పనులు నిర్వహించి సమాజాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకొని తనవంతు చేయూతగా మానవతా దృక్పథంతో కార్మికులకు చీరలు పంపిణీ చేసే సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ గుప్తా, చెరుకూరు రవి, హేమంత్, ధను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకులాల్లో ఖాళీ సీట్లకు తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్లు)

వాంకిడి/ ఆసిఫాబాద్, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):-

కొమురం భీం జిల్లా గురుకులాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి అక్టోబర్ 21 న తక్షణ ప్రవేశాలు (స్పాట్ అడ్మిషన్లు) నిర్వహించనున్నట్టు జిల్లా సమన్వయ అధికారి జూలూరు యాదగిరి తెలిపారు. బీఎల్వీ సెట్ - 2025 పరీక్ష రాసిన, మెరిట్ పొందిన విద్యార్థులు అర్హులని ఈ నెల 21 న ఆసిఫాబాద్ (జిల్లా అటవీ అధికారి కార్యాలయం ఎదురుగా) జనకా పూర్ లోని బాలుర గురుకుల పాఠశాలలో ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు అడ్మిషన్లు జరుగుతాయని సమన్వయ అధికారి పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆధార్ కార్డు , హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, కుల, ఆదాయ, నివాస , పాఠశాల బోనఫైడ్ మరియు టిసి సర్టిఫికెట్లు విద్యార్థులను తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన సూచించారు. గురుకుల పాఠశాలల్లో 6వ తరగతిలో 12, 7వ తరగతిలో 13, 8వ తరగతిలో 19, 9వ తరగతిలో 25 మొత్తం 69 సీట్లు ఖాళీగా ఉండగా, ఎస్సీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. అర్హులెవరూ లేని పక్షంలో లాటరీ ద్వారా ఇతరులకు అవకాశం కల్పిస్తారు.

# ఇంకా ఎన్ని సంవత్సరాలు తాత్కాలిక వంతెన?

-వాగు పై శాశ్వత వంతెన నిర్మాణం ఎప్పుడు?
-ప్రభుత్వం స్పందించా లంటూ ప్రజల డిమాండ్

వాంకిడి, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి కాగజ్ నగర్ మండల సరిహద్దు గ్రామమైన నందూప వాగు పై శాశ్వత వంతెన నిర్మాణం దశాబ్దాలుగా పెండింగ్ లోనే ఉంది. గత రెండు దశాబ్దాలుగా వంతెన నిర్మాణం పూర్తి కావడం లేదని పిల్లర్లు లేపి నిర్మాణం నిలిపివేయడంతో, స్థానికులు ప్రతి వర్షా కాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో వాగులో నీటి ప్రవాహం పెరిగి, రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. తాత్కాలిక వంతెన వేసినప్పటికీ అది మట్టితో, మొరంతో నిర్మించిన సాధారణ ఏర్పాటే. జూన్ నుండి అక్టోబర్ వరకు పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ప్రతి ఏడాది గ్రామస్తులే స్వయంగా తాత్కాలిక వంతెన ఏర్పాటు చేస్తుండటం దయనీయమైందివంతెన పూర్తైతే వాంకిడి నుండి కాగజ్‌నగర్‌కు కేవలం 30 నిమిషాల్లో ప్రయాణించగలిగే అవకాశం ఉంటుంది. కాని ప్రజాప్రతినిధుల మధ్య పరిధి సమస్యల కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. సిర్పూర్ ఎమ్మెల్యే ఇది తన పరిధి కాదంటున్నారు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కూడా ఇదే మాట అంటున్నారు. ప్రజలు వారి నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 20 ఏళ్ళుగా వంతెన పూర్తి కాకపోవడం దురదృష్టకరమని ఇరు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, శాశ్వత వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చిరాగ్పల్లి ఎస్ఐ

మొగుడంపల్లి మండల పత్రిక ప్రతినిధి,తెలంగాణ పత్రిక అక్టోబర్ 19,




దీపావళి పండుగ వెలుగుల పండుగగా మనందరికీ ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. కుటుంబసభ్యులు, స్నేహితులు కలిసి పటాకులు కాల్చుతూ, దీపాలు వెలిగిస్తూ సంబరాలు జరుపుకుంటారు. అయితే ఈ సంతోషంలో సురక్షితతను మరిచిపోతే చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా టపాసుల వల్ల గాయాలు, అగ్నిప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. కాబట్టి ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. పిల్లలకు పటాకులు ఎలా వాడాలో చెప్పి, పెద్దవారు వారి పక్కనే ఉండి పర్యవేక్షించాలి. ఇది కేవలం భద్రత కోసం మాత్రమే కాకుండా, వారికి బాధ్యతాయుతమైన ప్రవర్తన నేర్పడానికి కూడా ఉపకరిస్తుంది.పటాకులు కాల్చేటప్పుడు ధరించే దుస్తుల విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. సింథటిక్ లేదా నైలాన్ దుస్తులు సులభంగా మంట పట్టుకుంటాయి. అందుకే పిల్లలు, పెద్దలు అందరూ కాటన్ దుస్తులు ధరించడం ఉత్తమం. అలాగే చేతులు, కాళ్ల రక్షణలో ఉండేలా చెప్పులు లేదా బూట్లు తప్పనిసరిగా వేసుకోవాలి. పటాకులు కాల్చేటప్పుడు సురక్షితమైన దూరం పాటించడం చాలా ముఖ్యం. చేతిలో పట్టుకుని పేల్చడం పూర్తిగా ప్రమాదకరం. టపాసులు సగం కాలినట్లయితే వాటిని మళ్లీ పట్టుకోకుండా, వాటిపై నీరు పోసి సురక్షితంగా తొలగించాలి.అదే విధంగా టపాసులు కాల్చే ప్రదేశం కూడా జాగ్రత్తగా ఎంపిక చేయాలి. గడ్డి, చెట్లు, గుడిసెలు లేదా పెట్రోల్ నిల్వలు ఉన్న ప్రాంతాల్లో అస్సలు కాల్చరాదు. ఎల్లప్పుడూ విస్తారమైన ఖాళీ ప్రదేశంలో, గాలి దిశను గమనిస్తూ పటాకులు కాల్చాలి. చిన్న పిల్లలు పెద్దవారి సహకారం లేకుండా టపాసులు వాడరాదు. ప్రతి ఇంటిలో చిన్న అగ్నిమాపక పరికరం లేదా నీటి బకెట్ సిద్ధంగా ఉంచడం మంచిది. దీపావళి పండుగ వెలుగుల పండుగగా, ఆనందం పంచుకునే రోజు మాత్రమే కాకుండా, మన సురక్షితతను కాపాడుకునే రోజు కూడా కావాలి. జాగ్రత్తలు పాటిస్తే దీపావళి మరింత ప్రకాశవంతంగా, సంతోషంగా ఉంటుంది.

## ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా లక్ష్యం

– రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్

కరీంనగర్ టౌన్,అక్టోబర్19(తెలంగాణ పత్రిక)



ప్రజా సమస్యలపై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భారత రాజ్యాంగం పరిపాలన ప్రకారమే,ప్రజా సమస్యలపై ఉద్యమం చేస్తుందని ప్రజల కోసం ఏర్పడింది రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. కరీంనగర్ లో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు అసలైన నిరుపేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్.పి.ఐ పార్టీ ప్రజల కోసం పనిచేయాలని పార్టీ కార్యకర్తలు ప్రజల వద్దనే ఉండి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిజమైన నిరుపేదలకు పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రిపబ్లికన్ పార్టీని బలపతం చేయాలని ముఖ్య కార్యకర్తలకు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ ద్వారా వారి సమస్యలను పరిష్కరించాలని పార్టీ ముఖ్య కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్, పెద్దల్లి చంద్రకాంత్ యాదవ్, మంచిర్యాల మహిళా జిల్లా అధ్యక్షురాలు జగదంబల లలిత, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముత్యం అశోక్ రెడ్డి, గందే కోమురయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో వీఆర్ లైఫ్‌స్టైల్ ను ప్రారంభించిన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లిలోని బాలకృష్ణనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "వీఆర్ లైఫ్‌స్టైల్" టెక్స్ టైల్ షాప్ ను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. వర్షిత్, మిత్రులు కలిసి వడ్డేపల్లి రాజేశ్వరరావును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూకట్‌పల్లిలో వీఆర్ లైఫ్‌స్టైల్ వంటి నూతన టెక్స్ టైల్ దుకాణం ప్రారంభమవడం ఎంతో ఆనందదాయకమని, స్థానిక యువత వ్యాపార రంగంలోకి అడుగుపెడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవడం ప్రశంసనీయమన్నారు. యువత పరిశ్రమలు పెట్టి వ్యాపారాలు అభివృద్ధి చేస్తూ స్థానికంగా ఉపాధి అవకాశాలు సృష్టించడం ఎంతో అవసరమని, వీఆర్ లైఫ్‌స్టైల్ దుకాణం కూకట్‌పల్లి ప్రజలకు ఉత్తమమైన నాణ్యమైన వస్త్రాలను అందిస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దానబోయిన నర్సింగ్, దుర్గాప్రసాద్ రావు, ప్రశాంత్ రావు, శివపటేల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 19

నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి 58 వ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి కాలనీ, శ్రీనగర్ కాలనీ, శ్రీ లక్ష్మి నగర్ కాలనీ మరియు రాఘవేంద్ర నగర్ ఫేస్ లో రూ. 1.65 కోట్లతో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ పరిధిలో అత్యవసర ప్రాంతాల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకే రోజు డివిజన్ లో సుమారు 1.65 కోట్లతో పనులకు శంకుస్థాపన చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను అడిగిన వెంటనే పరిష్కరించిన సందర్భంగా ఎమ్మెల్యే గారిని కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించిన తమ కృతజ్ఞత భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

సోమవారం,
అక్టోబర్ 20 2025
కరీంనగర్



## రోడ్లపై వరి ధాన్యం ఆరబోతలు... వాహనదారుల పాలిట యమపశాలు..

**-పట్టించుకోని అధికారులు.. మొదలైన వడ్ల ఆరబోతలు..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 19 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఖరీఫ్ లో వరి పంటలు కోతలు ప్రారంభమయ్యాయి. కానీ, రైతులు వారి సౌలభ్యం కోసం, కోట్ల రూపాయలతో నిర్మించిన రహదారులపై వరి ధాన్యాన్ని ఆరబెడుతూ, కల్లాల వలె మార్చుకుంటున్నారు. గత సంవత్సరం వరి ధాన్యం ఆరబోతతో ఎన్నో ప్రమాదాలు జరిగినా, పోలీసులు హెచ్చరించిన, అన్నదాతల మాత్రం తీరు మార్చుకోవడం లేదు. వల్బాపూర్ నుండి మామిడాలపల్లి వరకు కరీంనగర్ -జమ్మికుంట ప్రధాన రహదారిపై అన్నదాతలు ఇష్ట రాజ్యాంగ వరి ధాన్యాన్ని ఆరబోస్తూ, ఒకవైపు రోడ్డును పూర్తిగా బ్లాక్ చేస్తూ, వాహనదారులకు , ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్నారు. రోడ్లపై వరి ధాన్యం ఆరబోతతో, సాయంత్రం సమయాన పరదాలు కప్పి, ధాన్యం కుప్పపై పై వేసిన రాళ్ల వల్ల, వాహనదారుడు గమనించక స్పీడ్ గా వెళ్లడంతో, వాహనం అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు మండలంలో కోకోలలుగా కనిపించిన, రైతులు మాత్రం తీరు మార్చుకోవడం లేదని వాహనదారులు అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు.నర్సింగాపూర్, వల్బాపూర్, వీణవంక గ్రామాల మధ్య మాత్రం రైతులకు ఎన్నిసార్లు చెప్పినా, రోడ్లపై ఆరబోత అంతా మా ఇష్టమున్నట్లుగా, మాట్లాడుతూ..వాహనదారులను తీవ్ర ఇబ్బంది చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల మేల్కొని, ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరేలాగా చర్యలు చేపట్టి, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులు అవగాహన కల్పించాలని మండల ప్రజలు, మేధావులు, వాహనదారులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## మొక్క జొన్న తో పాటు సోయాబిన్,పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 19 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ..... పాల మీద చిత్తశుద్ధి లేని ప్రభుత్వం మాకు ఉండడం మన దురదృష్టం అని అన్నారు. రబీ సీజన్ వచ్చిన కూడా కొనుగోలు కేంద్రాలను ఇంకా ప్రారంభించకపోవడం.. ఏంటి అని అన్నారు. రైతుల ఆదాయనీకు గండి కొట్టి దళారుల కడుపు నిపుతున్న ఈ కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు నాడు ఇచ్చిన హామీలు మర్చిపోయి రెండు సంవత్సరాల కాలం కాలసేపన చేసింది అని అన్నారు. అటు ఎప్పటికీ 50% మంది రైతులకు రుణమాఫీ కాలేదు గత రబీ సీజన్ రైతు భరోసా ఇప్పటివరకు రాలేదు వచ్చే రైతు భరోసా కూడా రైతులకు ఇస్తారో లేదో అనే అయోమయంలో అన్నదాతలు ఉన్నారు అని అన్నారు ఈ ప్రభుతానికి రైతుల మీద ప్రేమ ఉంటే గత సీజన్లో ముంచిన రైతు భరోసా మరియు రుణమాఫీ రైతులకు అందించి ఈ ఈసారైనా రైతులకు ఎకరాకు 15 వేలు ఇస్తారన్న హామీ నిరవేర్చాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా చీరలు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

కూకట్పల్లి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా ఆదివారం వివేకానందనగర్ డివిజన్ లో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు పెద్దసంఖ్యలో ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. వివేకానందనగర్ 122 డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రేపన్ రాజు పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, 122 డివిజన్ ప్రధాన కార్యదర్శి రేపన్ రాజు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. హైదరాబాద్ లో పేరుకుపోతున్న చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించి మహా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న ఘనత పారిశుధ్య కార్మికులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులతోపాటు పెద్దసంఖ్యలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రహదారులపై ధాన్యం ఆరబోయకండి, ప్రమాదాలకు నెలవు కాకండి

**-కుటుంబ జీవితాలను చిన్నబిన్నం చేయకండి..**

**-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 19 ( తెలంగాణ పత్రిక)



వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కొన్ని గ్రామాల్లో రైతులు తమ వరి పంటను రహదారులపై ఆరబెట్టడం గమనించబడిందని, రైతుల కష్టాన్ని, వారి శ్రమను గౌరవిస్తూ.. రోడ్డు ప్రమాదాలపై వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ..రైతు సోదరులు దేశానికి అన్నదాతలు,కానీ రహదారులపై ధాన్యన్ని ఆరబెట్టడం వలన వాహనదారులు జారిపడడం, ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో బాధితులు కూడా మన రైతు కుటుంబాల సభ్యులే అవుతున్నారు.రహదారులు ప్రజా వినియోగానికి చెందినవని, వాటిపై వస్తువులు లేదా పంట ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, అది భారతీయ న్యాయ సంహిత ( బి ఎన్ ఎస్ -2023) సెక్షన్ 281, 285, 106(1),125(ఏ) ప్రకారం శిక్షార్హం.అందువల్ల ప్రజలందరూ, ముఖ్యంగా రైతు సోదరులు, తమ పంటలను రహదారులపై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలు ఆరబెట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యత రహదారులను ప్రమాదరహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు.

## రైతు పండించిన ప్రతి పంటలు బోనస్ ఇవ్వాలి

**-మా బోథ్ నియోజకవర్గ ప్రజల ప్రధాన పంటలైన పత్తి,సోయా,మొక్క జొన్న, శనగ,వేరు శనగ పంటలకు కూడా బోనస్ ఇవ్వాలి.**

**- వ్యవసాయ శాఖ కమిటీచైర్మన్ బొడ్డు గంగారెడ్డి**

**-బోథ్ కాంగ్రెస్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,**

**-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 19:-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... రైతుల మీద ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని అన్నారు. మొక్క జొన్న తో పాటు సోయాబిన్ మరియు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి అని అన్నారు. కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. ఆ యాప్ ఇప్పుడే అమలు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలి అని అన్నారు. చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒకటి రెండు సంవత్సరాలు పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి అని అన్నారు. అదేవిధంగా రైతులు ఎవరుకూడా దళారులకు పంట అమ్మ మోసపోవద్దు అని అన్నారు తిరలోనే ఈ ప్రభుత్వంతో పోరాడి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే విధంగా చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ(భారత రాష్ట్ర సమితి) లోకి సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి కూతురు, అల్లుడు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎనిక వేల రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. తెలంగాణ భవన్లో కేటీఆర్, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పాశం యాదగిరి కూతురు పాశం పల్లవి, అల్లుడు అంజిబాబు ఇద్దరు ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరడం చాలా ఇంట్రెస్ట్ గా ఉందని జూబ్లీహిల్స్లో బీఆర్ఎస్ గెలుస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాభేరా బేగం గౌస్,సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో డైరెక్టర్ దొమ్మాట నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సింగిల్ విండో వైస్ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో నల్ల కండువాలతో భారీ ర్యాలీ...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 19

కల్వకుర్తిలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిసి జేఏసి నేతలు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు.

## పిల్లలకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తా ఎమ్మెల్యే



తెలంగాణ ప్రత్యేక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 19

మనోవికాస కేంద్రంలోని పిల్లలకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సుబేదారిలో ఎమ్మెల్యే నాగరాజును మల్లికాంబ మనోవికాస కేంద్రం పిల్లలు కలిసి స్వయంగా తయారు చేసిన అందమైన దీపాలను బహుకరించి ముందస్తుగా దీపావళి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు గా అంజయ్య ఏకగ్రీవ ఎన్నిక...

**-నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కార్యదర్శులు ..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 19 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని 26 గ్రామలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు శనివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులుగా వల్బాపూర్ గ్రామంలో పనిచేస్తున్న కే అంజయ్య ను ఏసగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బి రవి( జిపి ఇప్పలపల్లి), గౌరవాధ్యక్షులుగా ఆర్ కిషన్( జిపి గంగారం), ఉపాధ్యక్షురాలుగా ఏ యశోద ( జిపి వీణవంక), ఉపాధ్యక్షులుగా ఆర్ హరీష్( జిపి రెడ్డిపల్లి ), సంయుక్త కార్యదర్శిగా కే ఐలోని( జిపి ఎలుబాక ), సంయుక్త కార్యదర్శిగా పి సుష్మ ( జిపి పోతిరెడ్డిపల్లి), కోశాధికారిగా ఎల్ కృష్ణ ( జిపి ఘన్ముక్ల ) ఈసీ మెంబర్లుగా పి సందీప్ ( జిపి దేశాయిపల్లి ), జీ స్వప్న ( జిపి మల్లన్న పల్లి ), కే రజిత ( జిపి బొంతుపల్లి ), ఏం రాజు ( జిపి కిష్టంపేట), ఏం శరత్ ( జిపి రామకృష్ణాపూర్ ), బి నరేష్ ( జిపి శ్రీరాముల పేట ) లను నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు పంచాయతీ కార్యదర్శులు షాలువ కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)**

స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డు సమీపంలోని హనుమాన్ ఆలయంలో శనివారం రోజు శనిత్రయోదశి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ని ఆశీర్వదించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక కథనాలపై స్పందించి రోడ్డెక్కిన మహిళలు



**మఠంపల్లి, అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక)**

గత రెండు వారాలుగా హుజుర్ నగర్, మట్టపల్లి రోడ్డు శిదిలావస్థకు చేరి గుంతలమయంగా మారిన వైనం పై తెలంగాణ పత్రిక లో వచ్చిన కథనాలపై ఆదివారం చౌటపల్లి మహిళలు రోడ్డెకారు. ఈ సందర్బంగా శాగం రెడ్డి సీతమ్మ మాట్లాడుతూ దుమ్ము ధూళితో ఇండ్లలో ఉండలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ట్రాఫిక్ స్థంభించింది. ఇప్పకైనా మంత్రి ఉత్తమ్ స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఇన్నోవా వాహనము టీకొట్టడంతో టూ వీలర్ పై ప్రయాణిస్తున్న వ్యక్తులకు గాయాలు



**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 19**

పొట్ల పహాడ్ నాగులపాటి అన్నారం గ్రామాల మధ్యన ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం లో ఇద్దరికీ గాయాలయ్యాయి. వివరాల ప్రకారం వట్టి ఖమ్మం పహాడ్ గ్రామానికి చెందిన వ్యక్తి తన కుటుంబంతో సూర్యాపేట నుండి పొట్లపహాడ్ మీదుగా మిర్యాలగూడ వైపు వెళ్తున్నాడు. అన్నారం వైపు నుంచి వస్తున్న ఇన్నోవా పొట్లపహాడ్ అన్నారం మధ్యన గల రోడ్డు టర్నింగ్ వద్ద టూ వీలర్ ని ఢీకొట్టడంతో వాహనదారుడు కి రెండు కాళ్లు విరిగినట్టు సమాచారం. అంతే కాకుండా వాహన పై ఉన్న అతని కూతురుకి కూడా గాయాలైనాయి. జరిగిన సంఘటనను చూసిన అక్కడి రైతులు, వాహనదారులు 108 కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన శంకర్ లింగం

**కూకట్‌పల్లి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)**



కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సీనియర్ ఆర్కిటెక్ట్ శంకర్ లింగం ఆదివారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ లింగం మాట్లాడుతూ, వెలుగుల పండగ దీపావళి చీకట్లను తొలగించి తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## దీపావళి పండుగ సమయంలో ముందస్తు జాగ్రత్తలు ప్రమాద నివారణ చర్యలు

**-సుధాకర్ సీఈఓ తెలంగాణా 108 ప్రాజెక్టు**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 19:-**

దీపావళి పర్వదిన సందర్భముగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ 108 ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. దీపావళి పండుగను దేశం మొత్తం చాలా సంతోషాల మధ్య ఆనందముగా జరుపుకుంటారు, ఇంకా దీపావళి రోజున దేశం అంత ప్రకాశిస్తుంది కాబట్టి దీపావళిని కాంతి పండుగ అంటారు. కానీ ఈ కాంతి పండుగ కొన్నిసార్లు మన నిర్లక్షం మరియు అజాగ్రత్త వలన మనకు చీకటిగా మారే ప్రమాదం వుంది. అత్యవసర కేసుల అంచనా వివరాలుఈ దీపావళికి అత్యవసర పరిస్థితులు 5% నుండి 10% వరకు పెరుగుతాయని అంచనా.వాహన సంబంధిత గాయాలు, వాహనేతర గాయాలు, కాలిన గాయాలు మరియు విషపూరిత/విషశాస్త్ర సంబంధిత అత్యవసర కేసులు ప్రధానముగా పెరిగే అవకాశం వుంది.ప్రస్తుత సగటు కంటే రోడ్డు ప్రమాదాలు రోజుకు 258 వరకు పెరిగే అవకాశం ఉంది. రోజుకు 256 నుండి 300 పైగా ప్రమాదాలు కేవలం మద్యం సేవించి వాహనాలు నడపడం వలన మాత్రమే జరుగుతున్నాయి. వాహనేతర గాయాల కేసులు (ఉదాహరణకు, శారీరక దాడులు, విద్యుత్ షాక్‌లు) సగటు 170 కేసుల నుంచి 200కి పైగా పెరిగే అవకాశం ఉంది. కాలిన గాయాలు,విషపూరితత/విషశాస్త్ర సంబంధిత కేసులు 120 నుంచి 150కి పైగా పెరగవచ్చు. పటాకులు సరైన విధంగా నిర్వహించకపోవడం వల్ల అలెర్జీ కేసుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ గణాంకాలు గత సంవత్సరాల అనుభవాల ఆధారంగా సేకరించబడ్డాయి.జాగ్రత్త, అవగాహన మరియు ముందస్తు ప్రణాళికతో ప్రతి ఒక్కరికీ సురక్షితమైన మరియు ఆనందకరమైన దీపావళిని కల్పించవచ్చు.శ్వాస సంబంధిత సమస్యలు,ఆస్తమా



లేదా గుండె వ్యాధులు ఉన్న వ్యక్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఉబ్బసం వంటి శ్వాస సమస్యలు ఉన్నవారు లేదా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వృద్ధుల పట్ల వారి పరిసరాలు విషయంలో జాగ్రత్తగా ఉండాలి.మా 108 అత్యవసర స్పందన బృందం రాష్ట్రవ్యాప్తంగా హాట్‌స్పాట్ ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఎప్పుడైనా (24 గంటలు) ఘటన స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు సిద్ధంగా వున్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 108 కు కాల్ చేయండి.దీపావళి టపాసులు కాల్చుతున్నప్పుడు ముందు జాగ్రత్తలు

**-టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలి.**

**-ధ్వని అధికముగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు.**

**-టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా వుండే నూలు దుస్తులను ధరించాలి.**

**-కాళ్లకు తప్పని సరిగా చెప్పులు ధరించవలెను.**

**-చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయం పెద్దలు పక్కనే ఉండాలి.**

**- కంటిఅద్దాలు మరియు మాస్క్ ధరించవలెను.**

**-చేతులలో టపాసులు పేల్చకూడదు.**

**మీరు ఏదైనా విందు ఏర్పాటు చేస్తుంటే:**

**-మద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవాలి.**

**-ఒకవేళ తాగి ఉంటే, వారిని మీ దగ్గరే ఉండనివ్వండి**

**-అతిథులు ఎవరు మద్యం సేవించారో గమనించి వారు ఇంటికి వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యం కలిగించండి - ఉబెర్ మరియు అలా లాంటి ప్రయాణ సౌకర్యాలను ఉపయోగించుకోండి.**

**మీరు విందుకు వెళ్ళాలి అనుకున్నప్పుడు**

**-దయచేసి మద్యం త్రాగి వాహనాలు నడుపకూడదు.**

**-మీరు మద్యపానం చెయ్యాలని ఉంటే, విందు స్థలం లోనే బస చెయ్యడానికి ఏర్పాటు చేసుకోండి, లేదా ఇంటికి వెళ్ళడానికి ముందు గానే తగిన ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటుచేసుకోండి.**

**-గతంలో ఈ విషయాన్ని పట్టించుకోని అనేక మంది ఈ దీపావళికి మనతో లేరు.**

**-ప్రమాదం జరిగి కాలిన గాయాలు ఏర్పడినప్పుడు జారత్తలు:**

**-వెంటనే 108 ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారం అందించవలెను**

**-కాలిన గాయాలపైనా సాధారణ చల్లగా వుండే నీరు 10 నుండి 20 నిముషాల వరకు పోయవలెను.**

**-శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పిఉంచవలెను.**

**-కొబ్బరి నూనె , సిరా , లాంటి వాటిని గాయాలకు పూయకూడదు.**

**-కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ పూయవలెను.**

**-సురక్షిత మరియు సంతోషాల దీపావళి శుభాకాంక్షలు.**

**-ఏదైనా అత్యవసర పరిస్థితిలో 108 కు కాల్ చేయండి - తెలంగాణలో ఎ 24 స్ 7 అందుబాటులో ఉంది.**

## కళాకారులను గుర్తిస్తున్న దుర్గాప్రసాద్ కళాకారులకు దీపావళి శుభాకాంక్షలు

**ఓదెల అక్టోబర్ 19 ( తెలంగాణ పత్రిక )**

ప్రోగ్రాం సీఈవో దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తెలుగు రాష్ట్రాల లో ప్రతిభ ఉన్న ప్రతి కళాకారుల్ని వెలుగులోకి తీసుకొచ్చేదే ఆయన నైజం వి ఈవెంట్స్ ప్రోగ్రాం సీఈవో దుర్గాప్రసాద్ 2019 నుండి ఆయన ప్రస్థానం ఆరు సంవత్సరాల వ్యవధిలో ఎంతోమంది కళాకారులతో హైదరాబాదు, వరంగల్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాలలో అనేకమైన వంటి ప్రోగ్రామ్స్ నిర్వహించారు అన్ని రకాల ప్రతిభ కలిగిన సుమారు 200 పైగా మంది కళాకారులకు స్టార్ ఐకానిక్ అవార్డు,షైనింగ్ స్టార్ అవార్డు, దసరా ఉత్సవ అవార్డు, ఇయర్ ఆఫ్ ది జర్నలిస్ట్ అవార్డు, ఫ్యాషన్ షో అవార్డు లతో యువతి యువకులకు ఫ్యాషన్స్ రంగంలో అవకాశం కల్పించి ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ప్రోత్సహిస్తున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న కళాకారులను గుర్తిస్తున్నారు. సెప్టెంబర్ హైదరాబాద్ లో ఈవెంట్స్



కొత్తపేటలోని సురభి లైట్ ఏసీ హొటల్లో జరిగిన అవార్డు కార్యక్రమంలో దాండియా నైట్ దసరా ఉత్సవ అవార్డ్స్ , అవార్డు ముఖ్య అతిథి సినీనటి మోనాక్షి పాల్గొన్నారు ఈ కార్యక్రమం పండుగ ఉత్సాహం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో నిండిపోయింది.ఇటువంటి ఉత్సవాలు మన సంస్కృతిని, సంప్రదాయాలను కొత్త తరానికి పరిచయం చేస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాండియా నైట్స్ హైదరాబాద్‌లో సాంస్కృతిక వైభవాన్ని చాటే



అద్భుతమైన ఉత్సవంగా నిలిచిందన్నారు. దసరా ఉత్సవ అవార్డ్స్ ద్వారా సమాజానికి సేవలందిస్తున్న వ్యక్తులు, సంస్థలకు గౌరవం ఇవ్వబడుతుందని నవంబర్ 1న గుంటూరులో జరిగే వి ఈవెంట్స్ లో ఎంపిక చేయబడిన200 మంది కళాకారులను ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించడం జరుగుతుందని అవార్డ్స్ అందుకోబోతున్న కళాకారులకు సీఈవో దుర్గాప్రసాద్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాహితం మా అభిమతం వాట్సాప్ గ్రూప్ ద్వారా నిరుపేద కుటుంబానికి చేయూత

**-గ్రూప్ వ్యవస్థాపకులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు)కు బాధిత కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు**

**-గ్రూప్ ప్రారంభించిన రాజు పంతులకు పట్టణవాసుల అభినందనలు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 19**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధి శర్మ (రాజు పంతులు) గంభీరావుపేట పట్టణ సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధియే ధ్యేయంగా ప్రజాహితం మా అభిమతం అనే నామకరణంతో వాట్సాప్ గ్రూప్ ప్రారంభించారు గడిచిన సంవత్సర కాలంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ మండలంలోని కాదు జిల్లాలోనే ఈ గ్రూపుకు ఒక ప్రత్యేకత చాటుకుంది పట్టణ కేంద్రంలోనీ ఏ ఒక్క చిన్న సమస్యలు ఉన్న ఈ గ్రూపు ద్వారా అందరికీ చేరవేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్న గ్రూప్ వ్యవస్థాపకులు రాచర్ల పార్థసారథి శర్మను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు" అందరూ బాగుండాలి అందులో నేనుండాలి" అనే సిద్ధాంతంతో రాజు పంతులు ఈ గ్రూపును ముందుకు



తీసుకెళుతున్నారు ఈ గ్రూపులో మొత్తం 766 మంది సభ్యులు ఉన్నారు ఇటీవల గ్రామ పంచాయతీలో వాటర్ మెన్ గా పనిచేస్తున్న తుమ్మల రమేష్ ప్రమాదవశాస్తు మరణించగా వారిది నిరుపేద కుటుంబం వారికి ఆర్థిక సహాయం అందించడం కోసం ముందుకు రావాలని ప్రజాహితం మా అభిమతం వ్యవస్థాపకులు రాజు పంతులు కోరగా గ్రూపులోని సభ్యులు ముందుకు వచ్చి 19000 ఆర్థిక సాయం అందించారు ఒక మంచి పని కోసం ముందుకు వచ్చి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి రాజు పంతులు కృతజ్ఞతలు తెలిపారు అట్టి రూపాయలను నేడు వారి



కుటుంబ సభ్యులకు అందజేశారు తమకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాహితం మా అభిమతం ద్వారా తమకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన రాచర్ల పార్థసారథి (శర్మ రాజు పంతులు) కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మంచి మనసుతో స్థాపించి పట్టణ సమస్యల పరిష్కారంతోపాటు నిరుపేదలకు సహాయకంగా ముందుకు నడుస్తున్న ప్రజాహితం మా అభిమతం వ్యవస్థాపకులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) ను స్థానికులతో పాటు అధికారులు అభినందిన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక





**-చీకటిని పారదోలుతూ వెలుగులు నింపే పండుగ దీపావళి.**

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 19 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జండా చౌరస్తా వద్ద వెలుగుల పండుగ దీపావళి సందడి మొదలైనది. దీపావళి సందడి చిరు వ్యాపారులు దీపావళి నోములు పూజ సామాగ్రి పూదు పండ్లు ఇతర దుకాణాలు చౌరస్తా కితకితలు ఆడుతుంది.ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి. దీన్ని నరక చతుర్దశి జరుపుకుంటారు

**కిటకిటలాడిన దీపావళి మార్కెట్లు**

చీకటిని పారదోలుతూ వెలుగులు నింపే పండుగ దీపా వళి. పండుగ సందర్భంగా లక్ష్మీపూజలు, నోము లు, వ్రతాలు ఆచరించేందుకు ఇండ్లు, వ్యాపార సముదాయాలను సిద్ధం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో నివాసముండే వారు పిల్లలతో కలిసి స్వగ్రామాలకు చేరుకున్నారు.

**రద్దీగా మారిన మార్కెట్లు,**

పండుగను పురస్కరించుకుని మార్కెట్లో కొనుగోళ్ల సందడి మొ దలైనది. మహిళలు పూలు, ప్రమిదలు, పూజా సామగ్రి కొనుగోళ్లలో నిమగ్నమయ్యారు. పం డుగ రోజు తెల్లవారుజామునే లేచి తలంటు స్నా నం చేసి కొత్త దుస్తులు ధరిస్తారు. సంధ్యా సమయంలో మహాలక్ష్మీదేవిని పూజించి ధూప, దీప, నైవేద్యాలు పెట్టి రావమ్మ మహాలక్ష్మీ రావమ్మా.. మమ్ము దీవించి సల్లంగా ఉండేలా ఆశీర్వదించమ్మ అంటూ మంగళ హారతులిస్తారు. ఇంటి ముందు ఉన్న తులసికోట వద్ద, ఇంటి ప్రధాన గుమ్మం వద్ద ప్రమిదలతో దీపాలు వెలిగించి ఇళ్లంతా దీపజ్యోతి వెలుగులను నింపుతారు. పండుగ రోజు చేసే తీపి వంటకాల్లో సేమియాల కు విశేష ప్రాధాన్యం ఉండటంతో మిఠాయి, కిరాణా షాపులు సేమియా కొనుగోలుదారులతోకిటకిటలాడుతున్నాయి.

**నూతన జంటను ఆహ్వానించడం**

ఈ ఏడాది వివాహమైన కొత్తల్లుడిని, కూతురిని ఇంటికి పిలుచుకుని నూతన దుస్తులు పెట్టి బంగారు ఆభరణాలను సమర్పిస్తారు. వ్యాపారులు తమ వ్యాపార సముదాయాలను శుభ్రం చేసుకుని రంగురం గుల పూలతో అందంగా అలంకరించి లక్ష్మీ దేవి పూజలు నిర్వహిస్తుంటారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా నుంచి ఎమ్మార్పీ చౌరస్తా వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా పూలు, మట్టి ప్రతిమలు, గుమ్మడికాయలను విక్రయిస్తున్నారు. కిలో పూలు రూ.100 నుంచి రూ.300 వరకు ధర పలుకుతున్నది. మట్టి ప్రతిమలు సైజులను బట్టి రూ.120 నుంచి రూ. 400 వరకు ఉన్నాయి.

పారులు ఈ రోజు నుంచే కొత్త ఖాతా పుస్తకాలను రాయ డం ప్రారంభిస్తారు. బొమ్మల కొలువు కోసం వినియోగించే బొమ్మల ధరలు పెరిగాయి.మిఠాయిల దుకాణాలన్నీ కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి. రకరకాల స్వీట్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. పండగ సందర్భంగా సరికొత్త మిఠాయిలను అందుబాటులోకి తెచ్చారు. పండక్కి కొన్ని రోజుల ముందు నుంచే రకరకాల రుచులను సిద్ధం చేసి కొనుగోలుదారులకు అందిస్తున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా స్వీట్లను అందుబాటులో ఉంచారు

# ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపు

**-కుటుంబంలోని ముగ్గురు పురుషులకు అనారోగ్యం**
**-ఇప్పటికే వైద్య చికిత్సల కోసం పది లక్షలు ఖర్చు**
**-దాతల కోసం ఎదురు చూపు**

మఠంపల్లి, అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక)



మానవత్వం ఉన్న దాతల కోసం ఆకుటుంభం ఎదురుచూస్తూఉంది.సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి కి చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఒకే కుటుంబంలో ముగ్గురు మగవారికి ఇంటి యజమాని తవిడ బోయిన చంద్రయ్య కు పక్షవాతం,పెద్ద కుమారుడు తవిడ బోయిన వీరబాబుకు కిడ్నీ, లివర్ సమస్యలు, చిన్నకుమారుడు తవిడబోయినవిగ్నేష్ కు మెదడుకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్నారు.ఇప్పటి వరకు పది లక్షలు వైద్య ఖర్చుల కోసం అయ్యాయని దాతలు సహకారం అందించాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. గూగుల్ పే, ఫోన్ పే నెంబర్ 7780233578 సహాయం చేయాలని దాతలను కోరుతున్నారు.

# సంబరాల దీపావళి ఐదు రోజుల పండుగ

**-లెక్చరర్ వైద్యశేషా రావు**

కామారెడ్డి, అక్టోబర్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ధన్వంతరీత్రయోదశి వాడుకలో ధన త్రయోదశి అని అంటూ ఆ రోజు బంగారం కొనాలనే ఆశ పడుతున్నాం!! కానీ ఆరోజు "ఆయుర్వేదానికి, ఆరోగ్యానికి మూలపురుషుడు శ్రీమన్నారాయణ స్వరూపుడు అయిన "ధన్వంతరీభగవాన్" జయంతి ! పాల సముద్రం చిలికిన సమయంలో చేతిలో అమృతభాండముతో అవతరించాడునరకచతుర్దశి: నరక యాతనల నుండి రక్షించమని యముడి ప్రీతి కొరకు మరియు పితృదేవతల ప్రీతి కొరకు ముందు దక్షిణ దిశలో దీపాన్ని వెలిగించి మిగతా అన్ని దీపాలను వెలిగించాలి ! నరకుడు చనిపోయిన రోజు కూడా ఇదే రోజు!!ప్రాక్జ్యోతీషపురం(నేటి అస్సాము) ను పాలించే ' నరకుడు' నర రూప రాక్షసుడు దేవీ ఉపాసకుడు. కానీ దేవిని వామాచారంలో క్షుద్రపూజలు చేసి అనేక అధ్భుతశక్తులను సంపాదించి దేవతలను కూడా ఓడించాడు ! వాడు ప్రతీ అమావాస్యలిపౌర్ణమికిలి నవ యవ్వన రాచ కన్యలను దేవికి బలిఇచ్చేవాడుకాముకత్వంతో అనుభవించేవాడు ! నరకుని చెఱసాలలో వేలాది అందమైన మహిళలు(రాచకన్యలు) బందీలుగా వుండేవారు ! ఆది వరాహ మూర్తికి - భూదేవికి కలిగిన సంతానమే ఈ నరకుడు తామస ప్రవృత్తితో జనించాడు శ్రీకృష్ణ భగవా నుడు - సత్యభామ(భూదేవీ అవతారం)తోకలసిగరుడారూఢుడై వచ్చి శక్తి ఉపాసకుడైన నరకుని శక్తి (సత్యభామ) సహకారంతో సంహరించాడు ! నరకుని పీడ విరగడైంది కావున ఇది 'నరక చతుర్దశి' !! దీపావళి:రావణ సంహారం తర్వాత సీతారాములు అయోధ్యకు వచ్చిన శుభ సంధర్భంగా దీపావళి జరుపు కోవటం , నరకునిబాధలనుండి విముక్తి లభించిన ఆనందంలో దీపావళిని జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారం !! దీపం - లక్ష్మీ స్వరూపం - ఐశ్వర్యస్వరూరంజ్ఞానస్వరూపం అందుకే మనం దీపావళీ రోజు లక్ష్మీపూజలు చేస్తాము !! వ్యాపారస్తులు కొత్త లెక్కలు వ్రాసుకుంటారుబలిపాఢ్యమి:లి వామనావతారంలో శ్రీమన్నా రాయణుడు బలి చక్రవర్తిని 'మూడు అడుగుల' నేలను దానమడిగాడు !వామన వటు వు కు దానమిచ్చాడు బలి, "ఇంతింతైవటుడింతైనభోరాశిపైనల్లంతై" అన్నట్లుగా ఒక పాదంతోభూమిని,ఇంకోపాదంతో ఆకాశాన్ని ఆక్రమించిన 'త్రివిక్రముడు' వేరొక పాదంతో బలినిపాతాళానికిఅణచాడు ! సంవత్సరానికి ఒకసారి బలి పాడ్యమి రోజున బలి భూలో కానికివచ్చిఇక్కడిదీపకాంతులను చూసి మనమంతా సుఖ శాంతులతో వుండాలని ఆశీర్వ దించి వెళతాడట . ఇదీ ఆయనకు వామనుడిచ్చిన వరం !యమ ద్వితీయ: సూర్యభగవానునికి యముడు - శనిదేవుడు ఇద్దరు పుత్రులు ! యమున అనే ఒక పుత్రిక కలదు ! యముడు - యమున ఇద్దరూ అన్నా చెల్లెలు కదా ! తనపని (జీవులను ఆయువు మూడిన తర్వాత తన యమపాశం తో ఈడ్చుక వచ్చి వారి వారి కర్మాను సారం వారి వారికి తగిన శిక్షలు విధించే పని)లో పడి పాపం చెల్లెలింటికి వెళ్ళటం లేదు యముడు !! చెల్లి బతిమాలింది ఒకసారి మా ఇంటికి రా అన్నయ్యా !! అని బతిమాలింది చెల్లెలు!! కార్తీక శుద్ధ విదియటమంగళవారంఈ రోజు తీరిక చేసుకుని తన చెల్లెలింటికి వెళ్ళి హాయిగా కొద్ది సేపు వుండి భోజనం చేసి వచ్చాడు యముడు ! చెల్లెలైన యమున అన్నయ్యను ఒక వరం అడిగింది ! ఎవరైతే ఈరోజు చెల్లెలింటికి వెళ్ళి చెల్లెలికి కట్నకానుక లిచ్చి వాళ్ళింట్లో భోజనం చేసి వస్తారో వారికి యముని బాధలు లేకుండా చేయి అని అడిగింది ! ఈ యమునమ్మనే యమునా నది ! కృష్ణ భక్తురాలు ! భగినీహస్తభోజనం పేరుతో ఉత్తర భారతంలో ఈ పండుగ ఇప్పటికీ జరుపుకుంటారు ! ఇదీ ఐదు పండుగల కథ .

# నిజామాబాద్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు - కలెక్టర్



విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 19, తెలంగాణ పత్రిక

దీపావళి పండుగను పురస్కరించుకుని నిజామాబాద్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారు చీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు...

# జమ్మిగడ్డ జై జవాన్ పార్క్ లో బెంచీల ఏర్పాటు

**-దాతలను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)

డాక్టర్ ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ జై జవాన్ కాలనీ పార్క్ లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బెంచులను ప్రారంభించి దాతలను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్క్ ల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి మనెమ్మ శ్రీనివాస్ గౌడ్ జై జవాన్ కాలని ప్రెసిడెంట్ తిరుమలయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి

**-పెద్దమ్మతల్లి నూతన దేవాలయానికి 1,01,116 విరాళం**
**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో పెద్దమ్మతల్లి నూతన దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ.1,01,116 విరాళం అందజేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ు "గ్రామాల్లో దేవాలయాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలు. దేవాలయ అభివృద్ధి అంటే గ్రామాభివృద్ధికే పునాది. ప్రతి గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పడితే ప్రజల్లో ఐకమత్యం, సానుకూల దృక్పథం పెరుగుతాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ చారి, విశాల్ గౌడ్, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, యాదగిరి, కాంతారావు, గోపాల్, ఆంజనేయులు, యాదిరెడ్డి, మహేష్ సాయి గౌడ్‌తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు....

**-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 19:

చీకట్లను తొలగించి వెలుగును అందించే పండుగ దీపావళి అని జిల్లా ప్రజలందరికీ పండుగ శు భాకాంక్షలు.అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులందరితో కలిసి జిల్లా ప్రజలందరూ సంతోషంగా సురక్షితంగా పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు..



## నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి ఒక గేటు ఎత్తివేత



కామారెడ్డి ,అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టు ఎక్కువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఆదివారం ప్రాజెక్టు ఒక వరద గేటును ఎత్తి దిగువకు 4,048 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు నిజాంసాగర్ ప్రాజెక్టు నీటి పారుదల శాఖ ఏఈ సాకేత్ తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ప్రాజెక్టులోకి 4,048 ఇన్ ఫ్లో గా వచ్చి చేరుతుందని అన్నారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 1,405.00 అడుగులు (17.802 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1405.00 అడుగుల (17.802 టీఎంసీలు) నీరు నిల్వ ఉందన్నారు. ప్రాజెక్టు ఒక వరద గేట్ ను ఎత్తివేసి 4,048 క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి నీటిని వదిలి పెడుతున్నట్లు ఏఈ తెలిపారు. అదేవిధంగా వర్షాభావంతో వాగులు, వంకలు కూడా వరద నీటితో ప్రవహిస్తున్నందున ప్రజలు, రైతులు, పశువుల గొర్రెల కాపరులు మంజీరా వైపు వెళ్లే నీటి ప్రవాహంలోకి కాలువలలోకి దిగరాదని అప్రమత్తంగా ఉండాలని కోరారు. పర్యాటకులు ప్రాజెక్టు అందాలను తిలకించే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వరద గేట్ల నీటి ప్రవాహం దగ్గరకు గాని లోతట్టు ప్రాంతాల వైపు ఎవరు వెళ్లకూడదని పర్యాటకులకు సూచించారు.

## దీపావళి పండుగ సందర్భంగా...ఆవు పాలు, పేడ, పంచకం ఉచితంగా అందజేస్తున్న

-సమాజ సేవకులు పులి రాజశేఖర్

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక



సంగెం మండలం,సంగెం గ్రామానికి చెందిన పులి రాజశేఖర్ గత కొన్ని సంవత్సరాలు నుండి దీపావళి పర్వదిన సందర్భంగా ఆవు పాలు, పేడ, పంచకం ఉచితంగా అందజేస్తున్నారు, ఈ సంవత్సరం కూడా దీపావళి పర్వదిన సందర్భంగా ఆ పవిత్రమైన నోములు నోముకునే భక్తులకు ఉచితంగా ఆవు పాలు, పేడ, పంచకం, అందజేస్తామని ఓ ప్రకటనలో తెలిపారు.. కావలసిన భక్తులు 9133700833 మొబైల్ నెంబర్ ఫోన్ చేయగలరు అని తెలిపారు...

## మార్చాలలో భక్తి శ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్ పండుగ...

-పాల్గొన్న పలు పార్టీల నాయకులు...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరులు గ్యార్మీ పండుగ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ గ్యార్మీ పండుగను హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా లేకుండా కలిసికట్టుగా జరుపుకున్నారు. దర్గా వద్ద అన్నదాన నిర్వహించారు.ఐక్యమత్యానికి నిదర్శనం గ్యార్మీ పండుగ పలువురు అన్నారు. . గ్యార్మీ పండుగను పురస్కరించుకుని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు.ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల ప్రేమాభి..మానాలు కలిగి ఉండాలన్నారు.

## దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

## దీపావళి ఎందుకు చేసుకుంటా రు,ఆరోజులక్ష్మీపూజాలుచేయ డానికి కారణం ఏమిటి?

-లెక్చరర్ వైద్యశేషారావు

కామారెడ్డి,అక్టోబర్19,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారతీయ సాంస్కృతిక ప్రతి లింగ, వర్గ విభేదాలకు అతీ తంగా జరుపుకునే పండుగ చైతన్య దీప్తుల దీపావళి దీపావళి అంటే సంస్కృతంలో దీపాల వరస అని అర్థం. నరకాసురుడు అనే రాక్షసున్ని సంహరించిన రోజు ప్రజలు సంతోషంలో జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుని చంపిసతీసమేతంగాఅయోధ్య కు వచ్చినరోజు అని రామాయ ణం చెప్తుంది.ప్రతి ఏటా ఆశ్వీ యుజ మాసంలో అమావాస్య రోజున దీపావళి వస్తుంది. దీపావళికి ముందు రోజు వచ్చే దాన్ని ఆశ్వీయుజ బహుళ చతుర్థి అంటారు. దీన్ని నరక చతుర్థి అని కూడా అంటారు. మహాలక్ష్మిపూజజరుపుకోవడా నికి ఒక విశిష్టత ఉంది.పూర్వం దుర్వాస మహర్షిఒకరోజుదేవేం ద్రుని ఆదిత్యానికి సంతోషించి ఒక మహిమాన్వితమైన "హారాన్ని" ప్రసాదించాడు. ఇంద్రుడు దాన్ని తిరస్కార భావంతో తన వద్దనున్న ఐరా వతం అనే ఏనుగు మెడలో వేశాడు.అప్పుడు మునీశ్వ రుడు దేవేంద్రున్ని శపిస్తాడు. దీని కారణంగా దేవేంద్రుడు రాజ్యమునుకోల్పోయి,సర్వసంప దలను పోగొట్టుకొని దిక్కుతోచని స్థితిలో శ్రీహరిని ప్రార్థిస్తాడు ఆ పరిస్థితిని గమనించిన శ్రీ మహా విష్ణువు దేవేంద్రున్ని ఒక జ్యోతిని వెలి గించి దాన్ని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించ మని ఇస్తాడు దానికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహం తో పూర్వవైవం కలిగించిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ



సమయంలో శ్రీమహావిష్ణు వు చింతనే ఉండే మహాలక్ష్మి దేవిని ఈలా ప్రశ్నించాడు?తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉం డడం న్యాయమా ?నీవు భక్తు లను కరుణించవా అంటాడు. దానికి సమాధానంఇస్తూనన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులు వారి వారి అభిష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షం రూపంగా, విజయాన్ని కోరుకునే వారికి విజయలక్ష్మి గా, విద్యార్థులుఆరాధిస్తేవిద్యా లక్ష్మిగా,ఐశ్వర్యం సమస్త కోరిక లు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్న రాలునవుతనని సమా ధానమిచ్చింది అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మి పూజించేవారికి సర్వసంప దలు చేకూరుతాయని విశ్వాసం దీపావళి చుట్టూ అనేక కథలు ఉన్నాయి. శ్రీకృ ష్ణుడు సత్యభామ సహకారం తో నరకాసురుని వధించాడు. కనుక ప్రజలందరూ తమ పీడ పెరిగిందని సంబరం చేసుకుం టారని ఒక కథ ఉంది. వ్యాపా రస్తులు దీపావళి రోజున కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆరోజు లక్ష్మీదేవి పూజ చేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తా రు. దీపావళి పండుగ లాంటి వి ప్రపంచంలో అన్ని సమాజా ల్లోఉన్నాయి.భగినిహస్తభోజనం అనే సాంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో ఉంది దీపావళి ఐదు రోజులపండుగగాజరుపు కుంటారు. దీపావళి వేడుకలు కార్తీకశుద్ధవిదియనుండి భాగి నిహస్త భోజనం తో ముగుస్తా యి. దీపావళి అయిన రెండో రోజునదీన్నిచేసుకుంటారు.భారతదేశంతో పాటు నేపాల్ లో కూడాజరుపుకుంటారు.ఈరోజును " పుష్ప ద్వితీయ వంటి అనేక పేర్లతో పిలుస్తారు భయ్యా జీజీ అనే పేరుతో ఉత్తర భారత దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది .బాగిణి హస్తభోజనం సోదరుని క్షేమా నికి సంబంధించినది. వాతావ రణ కాలుష్యానికి హానికలుగ ని పటాకులనుకాల్చండి.ప్రమా దాలకు దూరంగా ప్రమోదానికి దగ్గరగా ఉండండి.ఈసంత్సరం దీపావళి 20/10/25 సోమవా రం మధ్యాహ్నం 2గంటల 39 నిమిషాలకు ప్రారంభం అయ్యి తేదీ 21/10/25మంగళవారం నాడు సాయంత్రం 4గంటల 4 నిమిషాల వరకు ఉంది. అందు చేత సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం అమావా స్య లోపు హారతులు తీసుకో వచ్చు.స్వాతి నక్షత్రం లేనందు నకొత్తవారికిక్యాదరీశ్వరినోములు చేసుకోరాదు.ప్రతిఇల్లులక్ష్మీ తో అంటే డబ్బులు కాదుసర్వ జనుల శ్రేయస్సు.

# ఆర్టీఏ చెక్ పోస్ట్‌పై ఏసీబీ దాడులు

-రూ.51,300 సీజ్

కామారెడ్డి ,అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఆర్టీఏ చెక్ పోస్ట్‌పై ఆదివారం వేకువజామున సోదాలు చేశారు. సుమారు మూడు నెలల క్రితం జూలై 16న ఇదే చెక్ పోస్ట్‌పై ఏసీబీ అధికారులు దాడి చేసి, అసిస్టెంట్ ఎన్‌వీఐ రిచర్డ్సన్‌తో పాటు నలుగురు సిబ్బందిని, ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి




తీసుకున్నారు.వారు వసూలు చేసిన డబ్బులతో పాటు, డ్రైవర్లు ఇచ్చిన నగదును సీజ్ చేసి కేసు నమోదు చేశారు. మళ్లీ ఆదివారం వేకువజామున 1 గంట ప్రాంతంలో ఏసీబీ అధికారులు చెక్ పోస్ట్ వద్దకు చేరుకొని ఉదయం 6:30 గంటల వరకు సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో డ్యూటీ నిర్వహిస్తున్న ఏఎంవీఐ అఫ్రోజొద్దీన్ వద్ద నుండి రూ.5,000 నగదు, అలాగే ఇతరుల వద్ద నుండి వసూలు చేసిన డబ్బులతో కలిపి మొత్తం రూ.51,300ని సీజ్ చేశారు. స్టాఫ్ వద్ద కూడా తనిఖీలు చేసినప్పటికీ డబ్బులు మాత్రం దొరకలేదని సమాచారం. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, తక్షణమే ఏసీబీ అధికారులకు రహస్యంగా సమాచారం అందించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి విద్యుత్ లైన్ తొలగించాలి

-జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

కామారెడ్డి , అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి , విద్యుత్ లైన్ అడ్డు రావడంతో, నిర్మాణ పనులు ఆగిపోయాయని, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ లైన్ ను తొలగించాలని కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పోసానిపేట గ్రామానికి



చెందిన తెడ్డు జ్యోతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన , విద్యుత్తులయంతో అర్ధాంతరంగా నిలిచిపోయిందని, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ లైన్ తొలగించాలని, ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయి అధికారులను సంఘటన స్థలాన్ని పరిశీలించాలని సూచించగా, క్షేత్రస్థాయిక అధికారులు పరిశీలించారు. రెండు స్తంభాలను వెంటనే మంజూరు చేసి విద్యుత్ లైన్లను తొలగించాలని పునతాధికారులు, క్షేత్రస్థాయి అధికారులకు సూచించినట్లు మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, నిశాంత్, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# సోయాబీన్ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

కామారెడ్డి ,అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోసోయాబీన్ పంట పండించిన రైతులు తొందరపడి తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు రైతులకు భరోసా కల్పించారు. శనివారం సోయాబీన్ దాన్యం కొనుగోళ్ల విషయంపై రాష్ట్ర మార్కెట్ చైర్మన్ మార గంగారెడ్డి తో చరవాణిలో మాట్లాడారు. సోయాబీన్ పంట పండించిన రైతుల వద్ద నుండి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన



చెందుతున్నారని, సోయాబీన్ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామని రైతులకు భరోసా కల్పించారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియ చేపడుతామని ఈ సందర్భంగా మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు. రైతులు ఎవరూ ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే ఢిల్లీలోని నాఫెడ్ అధికారులతో కూడా మాట్లాడినట్లు తెలిపారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియ చేపట్టకపోతే, అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్తానని ఎమ్మెల్యే సోయా రైతులకు తెలిపారు. రైతులు ఎవ్వరూ తొందరపడొద్దని, దళారుల మాటలు నమ్మి మోస పోవద్దని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు.

## నిజాంబాద్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సుజాత్ బోధన్ జూనియర్ కాలేజీలో టపాసుల దుకాణాలను ఇన్స్పెక్షన్ చేసిన అధికారులు

తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 19.

నిజాంబాద్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారైన సుజాత్ బోధన్ మండలానికి చెందిన తన టీం తో బోధన్ జూనియర్ కాలేజీలో టపాసులు దుకాణాలను తనకీ చేయగా ఐదు టపాసులు దుకాణాలను మరియు నాలుగు స్వీట్ హోం షాపులపై మొత్తం కలిపి 9 కేసులను నమోదు చేశారు నగదు రొక్కము.24000. స్వాధీనం చేసుకున్నారు లీగల్ మెట్ర లజి అధికారితో తమ డిపార్ట్మెంట్ కి సంబంధించిన బోధన్ టౌన్ లో పనిచేస్తున్న సిఐ




సందీప్ కుమార్. నరేష్ సురేందర్ వారిపై అధికారితో తనిఖీలో భాగంగా వారు కూడా పాల్గొన్నారు.



# దివ్య కాంతుల దీపావళి!

**-అమావాస్య చీకట్లను తరిమే పర్వదినం**

**కామారెడ్డి టౌన్, అక్టోబర్ 19 ( తెలంగాణ పత్రిక )**

ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజున భారతదేశమంతటా అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగే దీపావళి. ఈ 'దీపాల వరుస' పండుగ కేవలం వెలుగుల సంబరం మాత్రమే కాదు, ఇది చెడుపై మంచి సాధించిన విజయం, అజ్ఞానంపై జ్ఞానం గెలిచిన శుభ సంకేతం. హిందూ, జైన, బౌద్ధ, సిక్కు మతస్థులు సైతం ఆరోగ్యం, సంతోషం, శ్రేయస్సు కోసం ఆరాధించే దివ్య పర్వదినం ఇది.



**దీపావళి విశిష్టత: పురాణాల కథనం**

దీపావళి పండుగ వెనుక అనేక పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా చెప్పుకోవలసినవి: నరకాసుర వధ: ద్వాపర యుగంలో లోక కంటకుడైన నరకాసురుణ్ణి శ్రీకృష్ణుడు తన సతీమణి సత్యభామ సహకారంతో ఆశ్వయుజ బహుళ చతుర్దశి నాడు సంహరించాడు. నరకుడి పీడ విరగడైనందుకు ప్రజలు ఆ మరుసటి రోజు అమావాస్య చీకట్లను పారదోలుతూ దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.శ్రీరాముడి అయోధ్య ప్రవేశం: మరొక కథనం ప్రకారం, లంకలో రావణుడిని సంహరించి, 14 సంవత్సరాల వనవాసం పూర్తి చేసుకున్న శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చిన రోజునే ప్రజలు దీపాలను వెలిగించి స్వాగతం పలికారు. ఆనాటి నుంచే ఈ పండుగ ఆనవాయితీగా వస్తుందని చెబుతారు.

**ఐదు రోజుల వేడుక**

దీపావళి పండుగను కొన్ని ప్రాంతాలలో ఐదు రోజుల పాటు వైభవంగా జరుపుకుంటారు: ధన త్రయోదశి (ధంతేరాస్):లిలి ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు లక్ష్మీదేవిని, ఆరోగ్యానికి అధిపతి అయిన ధన్వంతరిని పూజిస్తారు. ఈ రోజున బంగారం, వెండి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదంగా భావిస్తారు. నరక చతుర్దశి: ఈ రోజు తెల్లవారుజామునే అభ్యంగన స్నానాలు ఆచరించి, కొత్త వస్త్రాలు ధరిస్తారు. సాయంత్రం వేళ దక్షిణ దిక్కున యమదీపం వెలిగించి అకాల మృత్యు భయం తొలగాలని కోరుకుంటారు. దీపావళి అమావాస్య: ప్రధాన పండుగ రోజు ఇదే. ఈ రోజు సాయంత్రం ఇంటిని దీపాలు, రంగవల్లులతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి పూజ నిర్వహిస్తారు. సంపద, శ్రేయస్సు కోసం లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. సాయంత్రం టపాసులు, బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకుంటారు. బలి పాడ్యమి (గోవర్ధన పూజ): కార్తీక శుద్ధ పాడ్యమి నాడు జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో బలిచక్రవర్తిని ఆరాధిస్తారు. భగినీ హస్త భోజనం (యమ ద్వితీయ): కార్తీక శుద్ధ విదియ రోజున సోదరులు తమ సోదరీమణుల ఇంటికి వెళ్లి వారి చేతి వంట తిని ఆశీస్సులు తీసుకుంటారు. దీపావళి పండుగ మన జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషం మరియు సౌభాగ్యాన్ని తీసుకురావాలని ఆశిద్దాం. అందరికీ దీపావళి శుభాకాంక్షలు!

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు -ఎమ్మెల్యే జీఎంఆర్

**-ఉత్తర భారతీయులు తెలంగాణ వాసులే -సూర్యదేవాలయం, ఫంక్షన్ హాల్‌కు త్వరలో శంకుస్థాపన**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక**

మినీ ఇండియా గా పేరుగాంచిన పటాన్చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) అన్నారు. జీవనోపాధి కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చి దశాబ్దాలుగా ఇక్కడ స్థిరపడిన ఉత్తర భారతీయులను తమ కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆదివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పాటి గ్రామ శివారులో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా ఉత్తర భారతీయులు ఘనంగా నిర్వహించే చట్ పూజ ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుండి ఉత్తర భారతీయులతో సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఎంపీటీసీగా మొదలై, ఎంపీపీగా, మూడు



సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో ఉత్తర భారతీయుల మద్దతు అమూల్యమని పేర్కొన్నారు. పరిశ్రమలలో పనిచేసే ఉత్తర భారతీయ కార్మికులకు ప్రమాదాలు సంభవించినప్పుడు యాజమాన్యాలతో చర్చించి తగిన నష్టపరిహారం అందజేయించామన్నారు. ఇటీవల అగర్వాల్ రబ్బర్, సాయిబాబా సెల్లులోజ్ సంస్థల ప్రమాదాల బాధిత కుటుంబాలకు సాయాన్ని అందించినట్లు గుర్తు చేశారు. పటాన్చెరులో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఉత్తర భారతీయులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో హామీ ఇచ్చినట్లుగా త్వరలోనే ఉత్తర భారతీయుల కోసం ఫంక్షన్ హాల్, సాకి చెరువు కట్టపై సూర్యదేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరగనున్నదని చెప్పారు. చట్ పూజ సందర్భంగా ఉచిత చెరుకు పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. "ప్రతి సమస్యకు నేను 24 గంటలు



అందుబాటులో ఉంటాను," అని ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు. సమావేశం ప్రారంభంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం నాయకుడు సందీప్ షాకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీలు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బీడీఎల్ భానూరు సిఐ విజయ్ కృష్ణ, దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, సంఘం ప్రతినిధులు సంజయ్ సింగ్, నీరజ్, జై కిషన్, టింకు, రవికుమార్, దిలీప్ గుప్తా, బుగోల్, యోగేష్, పాండే, నరేందర్, పింటూ సింగ్, దినోత్, చోబే, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ధాన్యం విక్రయించిన 4రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జామ..**

**- సింగిల్ విండో ఆధ్వర్యంలో 8గ్రామాల్లో కొనుగోలు సెంటర్లో ప్రారంభం..**

**చిగురుమామిడి,అక్టోబర్19 (తెలంగాణ పత్రిక):**

ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు పిలుపునిచ్చారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.17శాతం తేమ ఉండలని,ధాన్యం



తూకం వేసిన 4రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు.ఏ రకం ధాన్యానికి 2389 అని,సాధారణ రకం ధాన్యానికి 2369రూపాయలను ప్రభుత్వం మద్దతు ధరగా చెల్లిస్తుందన్నారు.రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని తొందరపడి దళారులకు విక్రయించిన నష్టపోవద్దని వారు పేర్కొన్నారు.రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎవరు అధర్యపడవద్దని చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు 500రూపాయల బోనస్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని చెప్పారు.సింగిల్ విండో ఆధ్వర్యంలో మండలంలోని సుందరగిరి,బొమ్మనపల్లి,గునుకులపల్లి,చిన్న ముల్కనూర్,నవాబుపేట,రామంచ,రేకొండ,సీతారాంపూర్ సెంటర్ లను ప్రారంభించినట్లు చైర్మన్ రమణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,డైరెక్టర్లు బండి లక్ష్మి,మాచమల్ల లచ్చవ్వ,కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య,అందె స్వామి,పేరాల లక్ష్మి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి,మహమ్మద్ కుదుపుద్దిన్,ఆలయ డైరెక్టర్ పూల లచ్చిరెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్,కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,అందే సురేష్,బి ఆర్ ఎస్ నాయకులు రామోజు కృష్ణమాచారి, తాళ్లపల్లి కిరణ్ కుమార్,ఏఈవోలు,జీపీవోలు,సింగిల్ విండో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి....

**-భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 19 :-**

అదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓం ప్రకాష్, ఆర్టీసీ మెకానిక్, అను వ్యక్తి ఇటీవలే బాబాసాహెబ్ అంబేద్కర్ పై, రాజ్యాంగంపై, అంబేద్కర్ వల్ల, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల దేశం అభివృద్ధి చెందడం లేదని ఆర్థికంగా దేశం నష్టపోయిందని అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఓం ప్రకాష్ అనే



వ్యక్తి పైన కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్యాంగాన్ని దుర్భాషలాడడం అంటే దేశాన్ని, జాతీయవాదాన్ని, కించపరిచినట్టేనని కాబట్టి అట్టి వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేయాలని భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ అదేవిధంగా నాయకులు పాటిల్ అమృత్ రావ్, మద్దెల మహేష్, బత్తుల రమేష్ బోథ్ పోలీస్ స్టేషన్ యందు ఎస్ఐ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పనిముట్లు కొరకు దరఖాస్తు ఫారాల సేకరణ..

**తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 19**



తల్లాడ మండలంలోని రైతులందరికీ తెలియజేయునది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద తల్లాడ మండలంకు గాను చేతి పంపులు, బ్యాటరీ మ్యానువల్ పంపులు,పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు,పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, గడ్డి కట్టలుకట్టె యంత్రం రాయితీ మీద కేటాయించడం జరిగింది . దీనికి గాను ఈనెల 24వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుంది. తల్లాడ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో (రైతు వేదిక తల్లాడ)అప్లికేషన్లు తీసుకోబడును. చిన్న, సన్నకారు రైతులు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు(5ఎకరాలు పైన ఉన్న రైతులు) 40% సబ్సిడీ మీద ఇవ్వబడును. దీనికి కావాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డు, ప్రతి పట్టాదారు పాస్ బుక్కు ,ప్రతి రైతు యొక్క ఫోటోలు మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని AEO లను కాని మండల వ్యవసాయ అధికారి ని కాని సంప్రదించగలరనీ తల్లాడ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎం. డి తాజుద్దీన్ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు

**కథలాపూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 19**



కథలాపూర్ మండల్ దుంపేట్ గ్రామానికి చెందిన BJP కార్యకర్త తునికి భూమయ్య కుమారుడు ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడగా ప్రతిమ హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి రావడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి,నరెడ్ల రవి, కాసోజీ ప్రతాప్,కల్లెడ ప్రసాద్ ఉన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**-ముత్తంగి శివారులో పటాన్చెరు పోలీసులు దాడి**

**- 26.4 కిలోల ఎండు గంజాయి స్వాధీనం**




**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక**

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని పటాన్చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి గ్రామ శివారులో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ ప్రక్కన గంజాయి తరలింపుకు పాల్పడుతున్నాడనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో దాడి నిర్వహించారు. దాడిలో ఆటో నంబర్ AP39UA 1046 లో గంజాయి రవాణా చేస్తున్న నిశాద్ వీరేంద్ర కుమార్ (37) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా, వై.రామవరం మండలం, పాలగడ్డ గ్రామానికి చెందినవాడని పోలీసులు తెలిపారు. ఒడిశాకు చెందిన ఘెను అనే వ్యక్తి నుంచి ఎండు గంజాయిని తెచ్చి తన గ్రామానికి రవాణా చేస్తే రూ.50,000 ఇస్తానని చెప్పడంతో అధిక ఆదాయం కోసం ఈ అక్రమ రవాణాకు పాల్పడ్డానని నిందితుడు ఒప్పుకున్నాడు. పటాన్చెరు పోలీసులు నిందితుడి వద్ద నుంచి 26.4 కిలోల ఎండు గంజాయి, రవాణాకు ఉపయోగించిన ఆటో మరియు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఎస్‌హెచ్‌ఓ వినాయక రెడ్డి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## బాలసంచ దుకాణాలకు లైసెన్సులు మరియు చర్యలు తప్పనిసరి

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 19:**



ప్రభుత్వ అనుమతి ఉన్న లైసెన్స్‌డ్ దుకాణాల నుండి మాత్రమే బాణసంచా కొనాలి అని ఎస్సై నారబోయిన సంధ్య తెలిపారు. 2025 అక్టోబర్ 20న సాయంత్రం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా పేల్చేందుకు అనుమతి ఉంది 125 డెసిబెల్స్ (4 మీటర్ల దూరంలో) కంటే శబ్ద స్థాయి ఎక్కువగా ఉన్న టపాసులు నిషేధం. "లార్వా సిరీస్", బేరియం కలిగిన టపాసులు, చైనీస్ రాకెట్లు వంటి వాటి వినియోగం నిషేధించబడింది బాణసంచా పేల్చేటప్పుడు భవనాలు, వాహనాలు, జ్వలన పదార్థాలు, విద్యుత్ మీటర్లు వంటి వాటికి దూరంగా ఉండాలి అనుమతులు లేని టపాసులు నిల్వ ఉంచినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు రక్షణ మరియు అత్యవసర సర్వీసులుతెలంగాణ ఫైర? సర్వీసెస్ విభాగం 24 గంటల ఫైర్ కంట్రోల్ రూమ్ (ఫోన్ 101, 112, ) నెంబర్లు అందుబాటులో ఉంటాయని ఎస్సై సంధ్య తెలిపారు.

## ఇల్లంతకుంట రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ప్రతి పౌర్ణమి రోజు అన్నప్రసాద వితరణ



ఇల్లంతకుంట, అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గ్రామానికి చెందిన సుదగోని గౌడ వంశస్థులు ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ నిర్ణయాన్ని ఆదివారం గ్రామంలోని గౌడ సంఘ సభ్యుల సమక్షంలో తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని కావున గ్రామస్తులందరూ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుదగోని మల్లయ్య గౌడ్, సుదగోని పరశురాం గౌడ్, సుదగోని ఆంజనేయులు గౌడ్, సుదగోని హనుమాండ్లు, సుదగోని నాగేంద్ర గౌడ్, సుదగోని సత్యనారాయణ, సుదగోని రాంబాబు, సుదుగోని సత్యనారాయణ, సుదగోని కమలాకర్ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.ు

## శృంగేరి పీఠాధిపతి రాకతో అరటాకులతో ఘనంగా స్వాగత ఏర్పాట్లు

**– స్వామివారికి అడుగడుగున పూలవర్షం పూలను పంపిణీ చేసిన నేతలు**





వేములవాడ, అక్టోబర్,19, తెలంగాణ పత్రిక.

శృంగేరి శారదా పీఠాధిపతి శ్రీ శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామివారికి స్వాగతం పలికేందుకు వేములవాడలో అరటాకులతో స్వాగత తోరణాలను ఏర్పాటు చేసి అపూర్వ ఏర్పాట్లు జరిపారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి రాక సందర్భంగా, చెక్కపల్లి బస్టాండ్ నుండి ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మహిళలతో పూలాభిషేకం నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం కోసం మార్గమధ్యంలో నిలబడే మహిళలకు ఆది శీనివాస్ పక్షాన పూలను పంపిణీ చేశారు. స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించి, శృంగేరి పీఠాధిపతి రాక సందర్భంగా భక్తిపూర్వక వాతావరణం నెలకొనేలా ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల సందడి



వేములవాడ, అక్టోబర్ ,19,తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ కల్యాణ కట్టలో తల నీలా లు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని తరించారు. కోడెమొక్కుల క్యూలైన్‌లో సుమారు రెండు గంటలపాటు నిరీక్షించారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్న అందర్నీ చల్లగా చూడు అని భక్తులు వేడుకున్నారు.

# సిఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

గంగాధర, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):

చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలానికి రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ మాట్లాడుతూ ఈ నిర్ణయం స్థానిక విద్యార్థుల్లో ఆనందాన్ని కలిగించింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో కళాశాల మంజూరు సాధ్యమైందని తెలిపారు. "గంగాధర డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను చేరుకోగల అవకాశం లభించింది. గతంలో విద్యార్థు



లు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్‌కు వెళ్లాల్సి వచ్చేది. దీంతో అనేక మంది విద్యను మధ్యలోనే మానేసే పరిస్థితి ఏర్పడేది," అని పేర్కొన్నారు. గంగాధర డిగ్రీ కళాశాల నిర్ణయం ద్వారా దాదాపు 20 గ్రామాలకు చెందిన వందలాది విద్యార్థులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వయంగా ఉన్నత విద్యావంతుడు కావడంతో, ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాల మంజూరుకు కృషి చేశారు. గంగాధర ఇప్పుడు విద్యలో ఒక ప్రధాన కేంద్రంగా మారుతోంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, రోమాల రమేష్, బుర్గు గంగన్న, వొడ్నాల యగ్నేష్, సాగి అజయ్ రావు, క్రర విద్యా సాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి, పడితపల్లి కిషన్, క్రర బాపు రెడ్డి, వేముల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, గరిగంటి కరుణాకర్, దోమకొండ మహేష్, ముచ్చ శంకరయ్య, మంత్రి లత మహేందర్, పడాల రాజన్న, దాతు అంజి, పెంచాల చందు, అట్ల శేఖర్ రెడ్డి, గంగాధర ప్రవీణ్, గంగినేని నవిన్, లింగయ్య, దానే ఓదెలు, పెద్దల్ల రాజేశం, ఎగుర్ల మల్లేశం, పిట్టల మల్లేశం, పలుమారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ సద్భావన సంస్కరణ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్

కామారెడ్డి ,అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనిచార్మినార్ వద్ద ప్రతి సంవత్సరం జరుపుకునే రాజీవ్ సద్భావన సంస్మరణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా సల్మాన్ ఖుర్షీద్‌కి సద్భావన అవార్డు అందజేశారు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మూడు తరాల గాంధీ కుటుంబంతో సల్మాన్ ఖుర్షీద్‌కి అనుబంధం ఉందన్నారు. రాజీవ్ సద్భావన అవార్డు సల్మాన్ ఖుర్షీద్ కి రావడం ఆనందంగా ఉంది. రాజీవ్ గాంధీ స్పూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 1990లో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారని షబ్బీర్ అలీ అన్నారు. 35 ఏళ్లుగా రాజీవ్ గాంధీ సద్భావన కార్యక్రమం జరుగుతుందన్నారు. గత పాలకులు అనుమతులు ఇవ్వకున్నా పోరాడామని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడటంతో ఇందిరా, రాజీవ్ గాంధీలు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సం.రాలు పూర్తి అవుతున్న సందర్భంగా

**– సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి**

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 19:

సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఏన్కూర్ మండల కార్యవర్గ సమావేశం స్థానిక గోరంట్ల సత్యం ఇంటివద్ద జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రమ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని దండి సురేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సం.రాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 న ఖమ్మం లో లక్షలాది మంది తో బహిరంగ సభ జరుగుతుందని దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలతో పాటు అంతర్జాతీయంగా 30 దేశాల కమ్యూనిస్ట్ పార్టీ



నాయకులు పాల్గొంటున్నారని దానికి ఏన్కూరు నుండి భారీ ఎత్తుగా కదాలలని పిలుపు నిచ్చారు.దేశంలో ఏ పార్టీకి లేని ఘనమైనా చరిత్ర సీపీఐ కి మాత్రమే ఉందని దాని వారసులుగా ప్రజల పక్షాన ప్రజా పోరాటాలను నిర్వహించాలన్నారు.దేశంలో అధికారంలో మత తత్వ శక్తులు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా వాడుకుంటూ పెద ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందన్నారు. ప్రజా సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ,ప్రభుత్వ రంగ సంస్థల ను మునివేస్తు లక్షలాది మంది ఉద్యోగులను తీసివేస్తున్నారాన్నారు. కమ్యునిస్ట్ పార్టీ కార్యకర్తలగా ప్రజల మధ్య ప్రజల కోసం ప్రజలతో సంఘటిత పోరాటాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నియోజక వర్గ కార్యదర్శి ఎర్రా బాబు,మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సబ్యులు తెప్పల సత్యం, మండల కార్యవర్గ సబ్యులు మడినేని వెంకన్న,పొన్నం రాంబాబు,తాళ్లూరి రమణ, మళ్ళెంపాటి కోటేశ్వర రావు, ఎల్లయ్య,మంకెన కృష్ణ, రమేశ్, బసవయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# వైన్ షాప్ లలో కొన్ని బ్రాండ్లే విక్రయిస్తున్నారు

**– వినియోగదారులకు అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచాలి**

కామారెడ్డి, అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని మద్యం షాపులలో మద్యం బ్రాండ్లు అన్ని దొరకక మద్యం ప్రియులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వైన్ షాప్ లలో ఓసి సిఎల్ తో పాటు భారీ రేట్లు గల మద్యం బ్రాండ్లు మాత్రమే వైన్సలో విక్రయిస్తున్నారు గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని మద్యం షాపులలో ఇదే తంతు కొనసాగుతోంది దీనితో ఎక్కువ రేటు చెల్లించలేని స్తోమత లేని మద్యం ప్రియులు ఓసి బ్రాండ్ తోనే సరిపెట్టుకుంటున్నారు తాము కోరుకున్న



బ్రాండ్ మందు లభించక ఇబ్బందులకు గురవుతున్నామని ఈ విషయంలో ఎక్సైజ్ అధికారులు మద్యం షాపుల యజమానులు ఇలాంటి శ్రద్ధ తీసుకోవడం లేదని మద్యం పేరు ఆరోపిస్తున్నారు ఇకనైనా ఎక్సైజ్ అధికారులు మద్యం ప్రియులకు అన్ని బ్రాండ్లు షాప్ లో లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దసరా దీపావళి పండుగ లసందర్భంగా మద్యం షాపులలో అన్ని బ్రాండ్లు దొరకకపోవడానికి కారణమేమిటో ఎవరికి చిక్కడం లేదు మద్యం షాపులకు వెళ్లి పలనా బ్రాండ్ కావాలని అడిగితే లేదనే సమాధానం వస్తుందని ఇలా ఎందుకని అడిగితే తమకు తెల్వదని సిబ్బంది చెప్తున్నారని మద్యం ప్రియులు వివరిస్తున్నారు మద్యం దుకాణాలలో ఐబి, బ్లెండర్ ప్లస్, సిగ్నేచర్, రాయల్ స్టాగ్, రాయల్ చాలెంజ్, రాయల్ చాలెంజ్ గ్రీన్, బి సెవెన్, స్టేర్లిన్, వంటి బ్రాండ్లు స్టాక్ అందుబాటులో లేదు ఇది జిల్లా అంతట అన్న పరిస్థితి వినియోగదారులకు కావలసిన అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఇచ్చోడ మండల బీసీ జేఏసీ కార్యవర్గం

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 19 :-

ఇచ్చోడ మండలంలోని బీసీ కుల సంఘాల నాయకులు సమావేశాన్ని ఏర్పరచుకొని ఇచ్చోడ మండల బీసీ జేఏసీ కమిటీని సంఘం నాయకులు అందరూ కలిసి అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బీసీ జేఏసీ ఇచ్చోడ మండల కమిటీ అధ్యక్షులుగా గాడ్గేసుభాష్ మండల అధ్యక్షులు గా నరాల రమణయ్య ఉపాధ్యక్షులుగా అంబేకర్ పాండురంగ్ ముండే పాండురంగ్ మాధవరావు ఆష్టే షేక్ ముస్తఫా షఫీ అహ్మద్ టెహెరే రమేష్ సామాన్పల్లి సుదర్శన్ తృప్తి గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి గా. పిల్లి నరేష్ అరుగుల గణేష్ ఆసం మనోహర్ రాకేలి శంకర్ రాము పటేల్ డుకురే సహాయ



కార్యదర్శులుగా అబ్దుల్ అజీమ్ అంగ రాజేశ్వర్ జాహేద్ బాయ్ రేసు పోతారెడ్డి రషీద్ భాయ్ ఎస్కే మహబూబ్ శ్రీనివాస్ యాదవ్ జాదవ్ కిరణ్ సూర్య వంశీ రామారావు ప్రవీణ్ పాటిల్ ఇంగోలే శివ కుమార్ బలగం రవి తోగటి లక్ష్మణ్ షేక్ ఫారుక్ ప్రచార కార్యదర్శులుగా శ్రీధర్ చారి కదం శివకాంత్ ఎస్.కె ఖదీర్ కుంబోజి నరసయ్య దేగల రవి కోశాధి కారిగా పాన్ పట్టే సుభాష్ కోటోజు వేణుగోపాల్ సోషల్ మీడియా ఇన్చార్జులుగా జాదవ్ రాము సత్య ప్రకాష్ చెరుకు ప్రమోద్ మామిడి భరత్ సాంబార్ బాలాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నరాల రవీందర్ మెహరాజ్ బాయ్ కదం బాబా రావు పటేల్ కార్యవర్గ సభ్యులుగా సుద్ద వార్ వెంకటేష్ ఇందూరి రాజేశ్వర్ కార్తీక్ ముండే షేక్ సాదిక్ ఎస్ కే వహీద్ శ్రీధరాచారి సలహా సభ్యులుగా జురెవార్ దీపక్ డుక్రే దామోదర్ యు కిషన్ గౌడ్ జి శివకుమార్ ఖదీర్ అహమద్ అబ్దుల్ రషీద్ చిక్కిలి గోవర్ధన్ యూసుఫ్ షేక్ వాజిద్ షేక్ అఫ్రోజ్ షేక్ మహమూద్ తదితర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్,19, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న వారి ఆధ్వర్యంలో స్రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ వారు స్రైజ్ హాస్పిటల్స్ వారు సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం. లయన్స్ క్లబ్ వారు వివిధ రకాలుగా సామాజిక సేవ చేస్తున్నారు.వైద్య శిబిరానికి వచ్చిన వారిని పరీక్షించి





వారికి తగిన మందులను అందిస్తున్నారు. దేశంలో గాని రాష్ట్రంలో గాని ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా లయన్స్ క్లబ్ వారు సౌజన్యం తప్పకుండా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కృత నిశ్చయంతో ఉంది.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రారంభిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం పేద వారిని ఎన్ని చేసిన ప్రయివేటు రంగం వారు కూడా తమ వంతు సహకారం పేదవారికి అందిస్తున్నారు.లయన్స్ క్లబ్ వారు రానున్న రోజుల్లో ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోవాలి.

## సమాజ సేవలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ

**- విద్యా , వైద్యం,క్రీడా ,సాంస్కృతిక రంగాల్లో సొసైటీ భాగస్వామ్యం**

**- సభ్యుల గౌరవం పెంచే విధంగా సొసైటీ కార్యవర్గం కృషి.అధ్యక్షుడు డా. రామారావు**

**- ఎల్డర్స్ రిక్రియేషన్స్ సొసైటీ వార్షిక జనరల్ బాడీ సమావేశం**

కోదాడ : అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)

సమాజ సేవలో కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ భాగస్వామ్యం అవుతుందని సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏటుకూరి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎల్డర్స్ రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా, వైద్యం, క్రీడా సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధికి సొసైటీ సహకారం అందిస్తుంది అన్నారు. విజ్ఞానం, వినోదం, ఆనందం, ఆరోగ్యం





అంశాలే సొసైటీ కి ప్రధాన సూచికలు అన్నారు. సమాజంలో సభ్యుల గౌరవాన్ని పెంచే విధంగా ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ కృషి చేస్తుందన్నారు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో కార్యదర్శి నివేదికను చదివి వినిపించగా సభ్యులందరూ చప్పట్ల తో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన సలహాదారు డాక్టర్ జాస్తి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చిన్నపరెడ్డి, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, జాయింట్ సెక్రెటరీ ఎండి జాకీర్, ఇమ్మడి రమేష్,ఈసీ మెంబర్లు పెదనాటి వెంకటేశ్వర రావు, తుమాటి సురేష్ రెడ్డి, మాదాల శ్రీధర్, కనగాల బ్రహ్మయ్య, రిటైర్డ్ డిటి రమణ రావు, పారా సీతయ్య, డాక్టర్ అశోక్ కుమార్,చంద్రశేఖర్, సట్టు నాగేశ్వరరావు, గంధం బంగారు తదితర కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దోమకొండ వాసి దేవరగట్టు ప్రసాద్ కు గిన్నిస్ వరల్డ్ రికార్డ్

కామారెడ్డి ,అక్టోబర్ 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పదిహేడు సంవత్సరాల క్రితం, తెలంగాణలోని కామారెడ్డి జిల్లాచిన్న గ్రామం దోమకొండ వీధుల నుంచి, కేవలం కలలు నిశ్చయంతో నేను కాగ్నిజెంట్ లో అడుగుపెట్టాను. ఆ మార్గం ఒక రోజు చరిత్రలో చెక్కబడిన క్షణానికి నన్ను తీసుకెళ్తుందని ఎప్పుడూ ఊహించలేదు. కాగ్నిజెంట్‌లో నేను ఉద్యోగాన్ని మాత్రమే కాదు, ఒక క్యాన్‌వాస్‌ని కనుగొన్నాను ఆలోచనలకు వేదిక, సాంకేతికతకు మానవత్వం కలిసే స్థలం, ప్రతి అసోసియేట్‌కి కలలుకనే, నిర్మించే, నాయకత్వం వహించే అవకాశం ఇచ్చే కుటుంబం.ఎస్ఏపి సెక్యూరిటీలో ఎన్నో సంవత్సరాల అనుభవం నాకు ఖచ్చితత్వం విలువను, విశ్వాసం



శక్తిని నేర్పింది. కానీ జెనరేటివ్ ఏఐవచ్చినప్పుడు అది ఒక మార్పు మాత్రమే కాదు అది ఒక పిలుపు. నేను దానిని కోడర్‌గా కాకుండా, సృష్టికర్తగా స్వీకరించాను. నేను ఒక వెల్‌బీయింగ్ పనితీరు విశ్లేషణ యాప్‌ను రూపొందించాను ఎస్ ఏ పి సపోర్ట్ ప్రొఫెషనల్స్ తమ పనితీరును ఆలోచించి, అభివృద్ధి చెందేందుకు, మరియు సహచరులతో దయతో పోల్చుకునేందుకు సహాయపడే విధంగా. ఇది నా వ్యక్తిగత అనుభవం మనస్ఫూర్తిగా పుట్టిన మిషన్. తర్వాత వచ్చింది 2025 ఆగస్టు 13. కాగ్నిజెంట్ చరిత్ర సృష్టించింది ప్రపంచంలోనే అతి పెద్ద ఆన్‌లైన్ జెనరేటివ్ ఏఐ హ్యాకథాన్ నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఆ క్షణంలో నేను ఉన్నాను. నేను నిర్మించాను. నేను నమ్మాను. ఈ విజయానికి ప్రేరణగా నిలిచింది మా సిఈఓ రవి కుమార్ దూరదృష్టి నాయకత్వం.

## సామాజిక సేవకు జై! జన్నారంలో రాజకీయాలకు అతీతంగా సన్మానం

**- గాంధీ ఫౌండేషన్ అవార్డు గ్రహీత షబ్బీర్ పాషాను అభినందించిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల అర్సీ, అక్టోబర్ 19:

మంచిర్యాల జిల్లా సామాజిక సేవ విషయానికి వస్తే రాజకీయాలు పక్కన పెట్టి ఏకం కావచ్చని నిరూపిత మైంది. జన్నారం మండల కేంద్రంలో ఆదివారం అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఇటీవల గాంధీ ఫౌండేషన్ అవార్డును అందుకున్న మండలవాసి, ప్రముఖ సామాజికవేత్త షబ్బీర్ పాషాను సన్మానిం చేందుకు ప్రధాన పార్టీల నాయకులంతా ఒకే వేదిక పైకి వచ్చారు. పార్టీల జెండాలు, సిద్ధాంతాలు పక్కన పెట్టి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షబ్బీర్ పాషా అందించిన విశేష సేవలను నాయకులు కొనియా



డారు. మాజీ కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల స్థాయి నాయకులు ఆయనను శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ అభినందన సభలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నోముల రాజకుమార్, సయ్యద్ రఫీల్లా, బీజేపీ ఎస్టీ మోర్చా నాయకులు అజ్మీరా బద్రి నాయక్, బీఆర్ఎస్ యువ నాయకులు సాయికిరణ్ వంటి ప్రముఖులు పాల్గొనడం విశేషం. ఒక సామాజిక కార్యకర్త కృషిని గుర్తించి, ప్రజా సేవ ముందు రాజకీయ విభేదాలు చిన్నవని ఈ నాయకులందరూ ఏకగ్రీవంగా ప్రకటిం చినట్లైంది. సామాజిక సేవకు లభించిన ఈ గౌరవం, స్థానిక రాజకీయ వర్గాలలో కొత్త ఒరవడికి నాంది పలికింది.కీలక అంశాలు: అవార్డు: గాంధీ ఫౌండేషన్ అవార్డు. గ్రహీత: షబ్బీర్ పాషా (జన్నారం మండల వాసి). సన్మానం విశిష్టత: కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కలిసి సన్మానించడం. ముఖ్య ఉద్దేశం: సామాజిక సేవకు రాజకీయాలకు అతీతంగా గౌరవం ఇవ్వడం.

## బీజేవైఎం నాయకులు మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రేవెల్లి రాజు దశదినకర్మలో బిజెపి నాయకులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రేవల్లి రాజు వీడియో వైరల్ అవడం చేత తన పరువు పోయిందని భావించి బీబీనగర్ పెద్ద చెరువులో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే రాజు దశదిన కర్మ లో ఉప్పల్ బిజెపి నాయకులు ఆత్మీయులు మిత్రబృందము కుర్మ సంఘం నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్ మాట్లాడుతూ ఉప్పల్ వాసులకు అప్పుడు బిజెపి పార్టీ నాయకుడు మా రేవల్లి రాజు అతను చనిపోయిన సందర్భంగా దశదినకర్మ వరకు సంతాప దినాలు గా ప్రకటించామని గత పది రోజుల నుండి అధికారికంగా అనధికారికంగా ఏ కార్యక్రమంలో పాల్గొనకపోవడం జరిగిందని అన్నారు ఇప్పటినుండి యధా ప్రకారం అన్ని కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి సీనియర్ బిజెపి నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి ఉప్పల్ డివిజన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కోట్రా గోవర్ధన్



అడవిదేవులపల్లి/ అక్టోబర్ 19/ తెలంగాణ పత్రిక:

జనసేన నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జనసేన పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రామ్ తాళ్లూర్‌ని మరియు టీటీడీ లోకల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ గా హైదరాబాద్ హిమాయత్ నగర్ టీటీడీ టెంపుల్ చైర్మన్ గా నియమితులైన తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ని ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జనసేన నాయకులతో కలిసి వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ జిల్లా నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్,షేక్ హసన్ మియా,గుణగంటి నాగరాజు,తోట నవీన్, గొనెల యస్వంత్,కస్తాల అభిషేక్, పాల్గొన్నారు.

## పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటాం

**- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి, అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పేకాటఆడితే కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పేకాట ఆడినందుకు ఇప్పటికే 81 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పేకాట దాడుల్లో జిల్లాలో రూ.85,312 నగదు, 41 సెల్ఫోన్లు, 9 బైకులు స్వాధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పేకాట స్థావరాలపై నిఘా కొనసాగు తుందన్నారు.గ్రామాలు, పట్టణాలు, ఫామ్‌హౌస్లు, ఇళ్లల్లోబహిరంగ ప్రదేశంలో జూదం, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ (Police Control Room) నెంబర్ 8712686133కు ఫోన్ చేయాలని, లేకపోతే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు, 100 డయల్కు సమాచారం అందించాలని కోరారు.

## ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

**- భరత్ నగర్ బురుజు గల్లి రూ.92లక్షలుతో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు**

**- పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందు ముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ బురుజు గల్లిలో రూ.92లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీల ను నిర్మాణాలను పనులను ఆదివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్‌లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ రాజ్ కుమార్ సల్లా ప్రభాకర్ రెడ్డి పాలడుగు లక్ష్మణ్ యేరా శ్రీనివాస్ సోమ బాలమణి మోత్కూరి శ్రీహిత్ బాబీ జిత్తు రెడ్డి కొత్త వంశీ మేకల రామ్ రెడ్డి మేకల మధుసూదన్ రెడ్డి పిన్నిటి భూపాల్ రెడ్డి కొత్త మలేష్ గౌడ్ ధర్మ రెడ్డి దశరత్ కురుమ తమ్మాలి రాజు తమ్మాలి కిషోర్ పుల్ల ప్రభాకర్ గొంది ప్రశాంత్ రెడ్డి సుదుగు నవీన్ రెడ్డి ముత్తంగరి రామ్ హరి యాదవ్ సోమ మలేష్ అడపా గౌతమ్ బజార్ నవీన్ గౌడ్ టైసిన్ బురుజురవి, కేమిడి ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలుడికి భరోసా ఇచ్చిన తూడి లచ్చన్న



**చొప్పదండి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక) :**

చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ సాద్విన్ కుమార్ ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలాడు. సాధ్విన్ కుటుంబ పరిస్థితిని గురించి సోషల్ మీడియా ద్వారా తెలిసిన తూడి లచ్చన్న , వెంటనే స్పందించి రాగంపేట గ్రామానికి వచ్చి సాద్విన్‌కు తన వంతుగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. తల్లిదండ్రుల మృతి తరువాత విషాద పరిస్థితుల్లో సాద్విన్‌కు ఈ సహాయం కొంతమేర ఊరటను ఇచ్చింది. అలాగే, ఆరు రోజుల క్రితం అదే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన స్వామి కుటుంబాన్ని పరామర్శించిన లచ్చన్న, వారికి రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నియోజక వర్గంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా నాకు తెలియజేస్తే, నా వంతుగా నేనూ సహాయపడతాను అని విద్యార్థులు చదువులో ముందుకు సాగేందుకు కావల సిన సహాయం మా వంతుగా చేస్తాను అని తెలిపారు. ఆడపిల్లల పుట్టిన సందర్భంగా ఇప్పటివరకు అనేక కుటుంబాలకు రూ.5,000 చొప్పున సహాయం చేసిన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు."సాద్విన్ నీవు ధైర్యంగా ఉండాలి. బాగా చదివి ఎదగాలి నీకు ఏ అవసరమైనా నన్ను నేరుగా సంప్రదించవచ్చు" అని బాలుడికి లచ్చన్న భరోసా ఇచ్చారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, అక్టోబర్, 19)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అర్ఎస్ఎస్ వేములవాడ ఖండ, విలాసాగర్ ఉప మండలం పథ సంచలన్ లో అర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి దర్ జీ,వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ వేములవాడ ఖండ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామ పురవీధుల గుండా అర్ఎస్ఎస్ కార్యకర్తల పథ సంచలన్ జరిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన అర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ సహా వ్యవస్థ ప్రముఖ్ దావులూరి మురళి దర్ జీ, పాల్గొని స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925లో విజయదశమి రోజున ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార





సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయ పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఅధారిత జీవనం,పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించ బడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ ఉపమండలం అలాగే పరిసర గ్రామాల స్వయం సేవకులు అలాగే వివిధ సంఘ క్షేత్రాల కార్యకర్తలు పాల్గొన్నారని ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి, తెలిపారు.

# ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

**రాయికల్ అక్టోబర్ 19(తెలంగాణ ప్రతిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ లోని ప్రగతి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల రూపంలో ఘనంగా జరిగింది. 1999-2000 విద్యాసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇరవై ఐదు సంవత్సరాల తర్వాత పూర్వ స్నేహితులు, గురువులు ఒకే వేదికపై కలుసుకోవడంతో శివాజీ రెడ్డి గార్డెన్ ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళ లాడింది. పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆ రోజుల్లో నేర్చుకున్న విలువలు, ఆచారాలు తమ జీవిత విజయాలకు



పునాది అని వారు గుర్తుచేసుకున్నారు. గురువులు విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ, "విద్యార్థుల ఎదుగుదలే పాఠశాల గర్వకారణం" అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "ఈ సిల్వర్ జూబ్లీ వేడుక కేవలం జ్ఞాపకోత్సవం మాత్రమే కాదు, పాఠశాల చరిత్రలో ఒక గర్వకారణమైన అధ్యాయం. పూర్వ విద్యార్థుల అనుబంధం, ఆత్మీయత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి"అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎలగందుల శ్రీనివాస్, ఇనుగందుల రవి, ఖదీర్, చంద్రశేఖర్, సత్యం, ఆజం, రవీందర్,రాజేశం,భూమయ్య, రాజన్న ,పూర్వ విద్యార్థులు గుట్ట సాయి కృష్ణ,బత్తిని ప్రణీత్, ఎన్నం మహేష్,జక్క రంజిత్, సర్ది జైపాల్, గజ్జి వేణు, ఎద్దండి దివాకర్ రెడ్డి, కార్తీక్, రాజేందర్ రెడ్డి, చింత రాజేష్,సోహెల్,హరికృష్ణ,భాగ్యలక్ష్మి,సునీత,అన్నపూర్ణ, కాయితి మానస తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో దీపావళి ప్రత్యేక పూజలు



**రాయికల్ అక్టోబర్ 19(తెలంగాణ ప్రతిక):**

జగిత్యాల జిల్లా రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాఠశాల ఆవరణంలో దీపాలు వెలిగించి తర్వాత లక్ష్మీ దేవి పూజలో చేశారు. బాణ సంచా కాలుస్తూ ఎంతో ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ దీపావళి పండుగ యొక్క విశిష్టతను,గొప్పతనాన్ని విద్యార్థినీవిద్యార్థులకు వివరించారు .దీపావళి పండగను అసలు ఎందుకు జరుపుకుంటామో దాని చరిత్రను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో లక్ష్మీదేవి యొక్క గౌరవ పూజ నిర్వహించి తర్వాత ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు బహుమతులు ,తీపి పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, అప్సర్, షారు, రంజిత్, శ్రీజ, సౌజన్య, సంజన,ఇందుజా, రజిత, మమత, సాయి హర్ష ,మంజుల ,స్రవంతి కవిత,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి**

**దేవరుప్పుల, అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక) :**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) జిల్లా 3వ మహాసభ దేవరుప్పుల మండలంలలోని సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్స్ లో జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా సిఐటియు జెండాను యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు వెంకన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన పైళ్ళ గణపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె పకృతి వనాల నిర్వహణలో భాగస్వాములు అవుతున్నారన్నారు. అంతేకాకుండా పల్స్ పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారు. ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రభలినా, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల



ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా. నిరంతరం సేవలందిస్తున్నారు. అనునిత్యం ప్రజాసేవ చేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేస్తున్నాయన్నారు. అట్టడుగు పంచాయతీ సిబ్బందికి సిఐటియు అండగా నిలబడి అనేక ఆందోళన-పోరాటాలు, సమ్మెలు చేసి హక్కులను సాధించి పెట్టిందన్నారు. ప్రభుత్వానికి వేటి చాకిరి చేస్తున్న కార్మికులు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైన, పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నెం.51 సవరణ, కేటగిరీలను కొనసాగించడం, వేతనాలను 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకరావడం బాధాకరమన్నారు. అదేవిధంగా వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇన్యూరెన్సు సౌకర్యం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు, కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ ఇలాంటి అనేక సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



**జనగామ జిల్లా సిఐటియు నూతన కమిటీ ఎన్నిక**

జనగామ జిల్లా సిఐటియు నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షులుగా రాపర్తి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బస్వ రామచంద్రం, కోశాధికారి గా బత్తిని వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నారోజు రామచంద్రం, పరం జ్యోతి, సహాయ కార్యదర్శి గా నునేముంతల యాకన్న ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా సంగి కరుణాకర్, ఏ. వెంకట్ రెడ్డి, పి. వెంకటేశ్వర్లు, ఎన్. సతీష్, కుక్కల సోమన్న, ఆంజనేయులు, జోగు కళమ్మ, యాదమ్మ, సుశీల, పద్మ తోపాటు 21 మందితో కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కన్వీనర్ పి. యాదమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, ప్రజానాట్యమండలి నాయకులు ఈ. వెంకటరెడ్డి, వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




# విజయ "కోట"పై అరుణ్ సంతకం యువతకు ఆదర్శంగా నిలిచిన యువకుడు

**- గ్రూప్2 ఎక్సయిజ్ సబ్ ఇన్ స్పెక్టర్ కొలువు సంపాదించిన కోట అరుణ్**

**- పంచాయతీ కార్యదర్శి , గ్రూప్ 2 గ్రూప్ 3, గ్రూప్ 4 ఉద్యోగాల నూ సంపాదించిన అరుణ్**

**హుజురాబాద్ అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక)**

పట్టుదల, అకుంఠిత దీక్ష, ఆత్మవిశ్వాసం ఉంటే చాలు అనుకున్న లక్ష్యాన్ని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సాధించొచ్చని నిరూపించారు ఓ యువకుడు. అతనే జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పూర్వ విద్యార్థి కోట అరుణ్ కుమార్. పువ్వు పుట్టగానే పరమళిస్తుందనే రీతిలో తొలి నుంచి చదువులో కోట అరుణ్ రాణించారు. తను పుట్టి పెరిగిన ఊరుతో పాటు కుటుంబం, స్నేహితులు, తనకు విద్య నేర్పిన పాఠశాల గర్వించేలా జీవితంలో ముందుకెళ్లాలని నిర్ణయించు కున్నాడు. అందుకు అనుక్షణం శ్రమిస్తూ. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగి విజేతయ్యాడు. కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కి చెందిన కోట అరుణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్2 ద్వారా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోట అరుణ్ కుమార్ బాల్య , విద్యాభ్యాసం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతి విద్యాపీఠం, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, జమ్మి కుంటలో కొనసాగింది. తదనంతరం ఉన్నత విద్యాభ్యాసం, బి.టెక్ పూర్తి చేసి, పోటీపరీక్షలకు సన్నదం అయి మొదటగా 2018లో వెలువడిన పంచాయతీ కార్యదర్శి ఫలితాల్లో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి, మళ్ళీ 2020 లో నుండి ప్రిపరేషన్ సాగిస్తూ ..ఈ మధ్యలో వెలువడిన గ్రూప్ 2 లో 161 ర్యాంక్ తో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కొలువు సంపాదించారు. గ్రూప్ 3లో 468 ర్యాంక్‌తో, గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గానూ ఉద్యోగాలు సాధించారు. గ్రూప్ 1 లో ప్రిలిమినరీ అర్హత సాధించినప్పటికీ, మెయిన్స్ లో ఆశించిన ఫలితాలు రాలేదు.



గ్రూప్ వన్ సాధించడమే లక్ష్యం: అరుణ్ కుమార్ రానున్న రోజుల్లో గ్రూప్ 1,సివిల్స్ లో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కోట అరుణ్ కుమార్ కృషి చేస్తున్నారు. "ఈ విజయం సాధించడంలో నా తల్లిదండ్రులు,నా కుటుంబ సభ్యులు,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో అలవర్చి న క్రమశిక్షణ, దేశభక్తితో, సమాజానికి సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు కొనసాగుతున్నానని" కోట అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# హెూమియోపతి ఎక్స్పో2025 విజయవంతం








**-రామంతపూర్ హెూమియోపతి కాలేజీలో 17 18 తేదీలలో నిర్వహించిన ఎక్స్పో**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

హెూమియోపతి కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహించడం హెూమియోపతి ఎక్స్పో 2025 కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమానికి ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లింగరాజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి డాక్టర్ కే కృష్ణమూర్తి ప్రోగ్రాం ఇన్చార్జి డాక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు, 17 18 తేదీలలో ఏర్పాటుచేసిన ఎక్స్పోలో వైద్య శిక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వివిధ వనరుల గురించి మందులు ఎలా తయారు చేస్తారనే విషయంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు ఉచిత వైద్య శిబిరాలతో పాటు కళాశాలలోని హెచ్ఐవి పరిశోధన కేంద్రంలో జరుగుతున్న పరీక్షల గురించి వివరించామని చెప్పారు ఉదయము 9:30 నుంచి సాయంత్రం 5:00 వరకు ప్రదర్శనలు నిర్వహించామన్నారు హెూమియోపతి కళాశాలలో సుమారు 80 పడకల ఆసుపత్రి ఉందని వివిధ రోగాలకు ఉచితంగా మందులు అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలను వివిధ పాఠశాలల విద్యార్థులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు అన్నారు మానవ శరీరంలో ఉన్న అవయవాలను తెలిపే విధంగా ప్రదర్శనలను నిర్వహించమన్నారు రెండు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 4000 మంది విద్యార్థులు పాల్గొన్నట్టుగా చెప్పారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు పాల్గొన్నట్టుగా డాక్టర్ లింగరాజు తెలిపారు.

# కల్లుగీత వృత్తి రక్షణకై ప్రభుత్వం చట్టాలు చేయాలి

**-కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ డిమాండ్**

కామారెడ్డి, అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కల్లుగీత కార్మికుల వృత్తి రక్షణకై ప్రభుత్వాలు చట్టాలు చేసి వారిని రక్షించాలని కామారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు ఆదివారం కామారెడ్డిలోకల్లుగీత కార్మిక సంఘం 68 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి ఈ రోజుకు 68 సంవత్సరాలు అవుతుందని ఈ 68 సంవత్సరాల ప్రయాణం లో ఎన్నో విజయాలు సాధించుకున్నాం ఇంకా సాధించాల్సి నవి ఉన్నాయని 1957 లో ధర్మాభిక్షం దాట్ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంఘం దొరలను భూస్వాములను ఎదిరించి హర్రాజు మామ్లా లను రద్దు చేయించుకుని సొసైటీలను ఏర్పాటు చేసుకొని చెట్టుపై హక్కు ఎక్స్ గ్రేషియా పెన్షన్ లాంటి అనేక హక్కులను సాధించుకున్నామని అనేకమంది నాయకులు ధర్మ బిక్షం ఎస్ ఆర్ దాట్ల మల్లయ్య తొట్ల మలుసూరు లాంటి అనేకమంది అమరవీరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మిక సంఘం దీక్షతో పని చేస్తుందని భవిష్యత్తులో కూడా అదే విధంగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత గీత కార్మికుల సంక్షేమానికి అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు పోరాటాల ద్వారా తెలియజేస్తూ కార్మికుల పక్షాన నికరంగా నిలబడి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు వృత్తి రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను నిర్వహిస్తుందని ఈ పోరాటాల్లో యువత కల్లు గీత కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రభుత్వం వృత్తిలో ఆధునీకరణ చేపట్టి మార్కెట్ సౌకర్యం కల్పిస్తే 5 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని కేరళ రాష్ట్రం ఇజ్రాయిల్ దేశంలో కల్లుగీత వృత్తి మీద ఆధునికరణ చేసి లక్షలాది మందికి జీవనోపాధి కలిగిస్తుందని కావున కల్లగీత వృత్తిని రక్షించాలంటే మద్యం తగ్గించి స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించే విధంగా అధునికరణ చేపట్టాలని మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ గౌడ్ జిల్లా నాయకులు శేర్ల సాయ గౌడ్ ,నారా గౌడ్ , రవీందర్ గౌడ్ ,మోహన్ గౌడ్ రాజా గౌడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నవోదయ నగర్ బస్తీ సంక్షేమ సంఘం కమాన్ నిర్మాణం

**-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక





మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ నగర్ బస్తీకి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బస్తీ యొక్క కమాన్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేసి పలుగు చేతబట్టి పునాది పనులు ప్రారంభించారు. సంక్షేమ సంఘం వారు ఈ కార్యక్రమం బస్తీ కోసం చేపట్టారని, మంచి శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మునుగంటి రాంప్రదీప్, బస్తీ అధ్యక్షులు సింగపాక లింగం, తాళ్లపల్లి లింగం, కొయ్యడ జైపాల్, జమలయ్య, అనోక్, నాగరాజు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అనాథ బాలుడికి భరోసా ఇచ్చిన తూడి లచ్చన్న





చొప్పదండి(తెలంగాణ పత్రిక అక్టోబర్, 19)

చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ సాద్విన్ కుమార్, ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మిగిలాడు. సాధ్విన్, కుటుంబ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తూడి లచ్చన్న , వెంటనే స్పందించి రాగంపేట గ్రామానికి వచ్చి సాద్విన్, కు తన వంతుగా రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. తల్లిదండ్రుల మృతి తరువాత విషాద పరిస్థితుల్లో సాద్విన్,కు ఈ సహాయం కొంతమేర ఊరటను ఇచ్చింది.

అలాగే, ఆరు రోజుల క్రితం అదే గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన స్వామి, కుటుంబాన్ని పరామర్శించిన లచ్చన్న , వారికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నియోజకవర్గంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా నాకు తెలియజేస్తే, నా వంతుగా నేను సహాయపడతానని విద్యార్థులు చదువులో ముందుకు సాగేందుకు కావలసిన సహాయం మా వంతుగా చేస్తాను అని తెలిపారు. ఆడపిల్లల పుట్టిన సందర్భంగా ఇప్పటివరకు అనేక కుటుంబాలకు రూ. 5,000 చొప్పున సహాయం చేసిన విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు."సాద్విన్, నీవు ధైర్యంగా ఉండాలి. బాగా చదివి ఉన్నత స్థాయి కి ఎదగాలి నీకు ఏ అవసరమైనా నన్ను నేరుగా సంప్రదించవచ్చు" అని బాలుడికి లచ్చన్న భరోసా ఇచ్చారు.

## ఆత్మీయ మిత్రుడు చిలుక ప్రవీణ్ ని,మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలసిన బొమ్మ కంటి రమేష్

ములుగు( తెలంగాణ పత్రిక)జిల్లా బ్యూరో,



నవంబర్ 8వ తారీకు హైదరాబాద్ సుందరయ్య భవనంలో జరగబోయే మీటింగ్ గురించి మాట్లాడడం జరిగింది పలు అంశంపై చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ,మరియు ప్రజాసేన ములుగు జిల్లా అధ్యక్షుడు, డాక్టర్ రొంటాల జనార్ధన్, పాల్గొనడం జరిగింది,

## ఆర్టీసీ మెకానిక్ ఓంకార్ ను వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలి ...

**-జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ కి వినతి పత్రం అందించిన అంబేద్కర్ సంఘ నాయకులు..**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 19 :-




ఆదిలాబాద్ జిల్లా లోని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో లో మెకానిక్ గా విధులు నిర్వహిస్తున్న (ఓంకార్) అనే వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డా బి ర్ అంబేద్కర్ ను అదేవిదంగా భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ అనుచిత వాక్యాలు చేసిన ఆర్టీసీ మెకానిక్ ఓంకార్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కి వినతి పత్రం అందించిన అంబేద్కర్ సంఘ నాయకులు ...

## మాస శివరాత్రి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో మహా అన్నదానం





కొడిమ్యాల, అక్టోబర్ 19. తెలంగాణ దినపత్రిక

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని పోచమ్మ గుడి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ హనుమాన్ దేవాలయంలో తేదీ: 19/10/2025, ఆదివారం నాడు మాస శివరాత్రి పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అమ్మవారికి సమర్పించిన ఒడు బియ్యంతో అన్నదానం చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.అంతేకాక, నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి సమర్పించిన చీరలను ధర నిర్ణయించి, మహిళలకు అందజేశారు. ఆలయ అర్చకులు దెందుకూరి భాస్కర్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో మహిళలు, భక్తులు, గ్రామస్థులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి శ్రీ హనుమాన్ సేవా సమితి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసింది.
శ్రీ హనుమాన్ సేవా సమితి – కొడిమ్యాల

## నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన-

**-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .**

నర్సంపేట అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం, ఖానాపురం మండలానికి చెందిన అనబత్తుల మానస – కీ,,శే,,రాజు కుమార్ దంపతుల కుమార్తెలు ఉదయశ్రీ, రమ్యశ్రీ ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ,ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, మాజీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు కాలకోటి సహదేవ్ అనబత్తుల విజయ్, మండల నాయకులు ఖలీల్, ఉపాధ్యక్షులు మండవ నరేష్, సీనియర్ నాయకులు లింగాబత్తుల యాకసాయన్న, నార్లపురం పాపయ్య, శ్యామా మల్లారెడ్డి, ఈసం లక్ష్మీనారాయణ, గొంది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.....

## ఇస్రోజివాడిలోబాధిత కుటుంబాల పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

-టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మండలంలోని ఇస్రోజివాడి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆదివారంసందర్శించి పరామర్శించారు. ఇస్రోజీ వాడి గ్రామానికి చెందిన మచ్చ భూమయ్య, కడారి రోడయ్య, దుబ్బాక ఎల్లయ్య,అనారోగ్యంతో చనిపోగా, అలాగే, వికలాంగుడిగా ఎన్నో రోజుల నుంచి బాధపడుతున్న షేక్.షరీఫుదీన్ ఆ విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట తాజా మాజీ కౌన్సిలర్ పంపరి శ్రీనివాస్,నిమ్మ విజయ్ రెడ్డి,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా, చాట్ల వంశీ, శంకర్ రావు, మామిళ్ళ రమేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గౌరు నవీన్ కుమార్,మధని శంకర్, చిన్న మల్లేష్, చెట్కూరి చిన్న సాయిలు, మచ్చ లింగం గంగరాజు చెట్కూరి నర్సింలు పర్శరములు. దుబ్బాక నడిపి రాజు, దుబ్బాక దత్తు షేక్ అజీజ్, కొప్పుల స్వామి, చేట్కూరి ప్రణీత్, చెట్కూరి జిమ్ మహిపాల్, పాల్గొన్నారు.

## నిరుపేద యువతికి ఆర్థిక సహాయం తూడి లచ్చన్న



రామడుగు(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 19)

రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో ముజహిద్, అనే వ్యక్తి కుమార్తె వివాహానికి రూ.10,000 ల ఆర్థిక సహాయాన్ని టీ.ఎల్. యువసేన అధినేత తూడి లచ్చన్న, అందించారు. ఈ సందర్భంగా లచ్చన్న, మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. అంతేకాక, అదే గ్రామానికి చెందిన జనగాం రమేష్, నివాసానికి వెళ్లిన లచ్చన్న, ఆయన భార్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, యువసేన సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. లచ్చన్న అందించిన సహాయాన్ని గ్రామస్థులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ కమిటీ ఎన్నిక

-అధ్యక్షులు మహంకాళి.వెంకటేశ్వర్లు



పాలకుర్తి/తొర్రూరు( తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

పట్టణ కేంద్రంలోని డిజిటల్ మీడియా జర్నలిస్టుల సమావేశ0 స్థానిక విశ్రాంతి భవనంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు వెల్తూరి పూర్ణచందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో మీడియా తొర్రూరు మండల డిజిటల్ మీడియా కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగింది.అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి వేర్పుల మహేష్,కోశాధికారిగా ధరావత్ రాజేందర్, ఉపాధ్యక్షులు పొన్నోజు యశ్వంత్, సహాయ కార్యదర్శి పొడకంటి శేఖర్, కార్యవర్గ సభ్యులు పబ్బోజు భరత్ కుమార్,మంగళపల్లి నాగరాజు,పున్నం సారయ్య,కొండ్లె ఉమేష్,ఎండి బషీర్ అరురి రవి,కుంభం మహేష్ కుమార్ గౌడ్ లను కమిటీగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎండి రహీం రాయిశెట్టి ఉపేందర్, కే.శ్రీకాంత్,మడిపెద్ది కార్తీక్,పల్లె దేవేందర్,ఎం శ్రీనివాస్,ఎర్పుల రమేష్,కే.రమేష్,జే.వాసు, టి.హరీష్,ఓ.సైదులు,వి.మహేందర్, రాపోలు శ్రీనివాస్ మొత్తం 25 మంది విలేకర్లు పాల్గొన్న సమావేశం కమిటీను ఎన్నుకొని విధి,విధానాలు, రూపొందించుకోవడం జరిగింది. ప్రజలకు వార్తలు చేరవేయడం లో డిజిటల్ మీడియా ముందంజలో ఉంటామని అన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

– లోకేశ్వరం మండల కేంద్రంలో విషాదఛాయలు

లోకేశ్వరం అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):



లోకేశ్వరం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు రామన్వార్ నారాయణ(52) ఆదివారం గుండెపోటుకు గురై హఠాన్మరణం చెందడంతో లోకేశ్వరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్వార్ నారాయణ మండలంలోని పిప్రి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సెలవు దినం కావడంతో ఇంటి వద్దె ఉన్న ఆయన ఉదయం చాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబీకులు అప్రమత్తమై నిజామాబాద్ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందడంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. అందరినీ ఆప్యాయంగా పలకరించే ఉపాధ్యాయుడు అకాల మరణం చెందడంతో సహచర ఉపాధ్యాయులు, సన్నిహితులు, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## సంగతన్ సృజన అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఏఐసిసి పరిశీలకులు

-నవజ్యోత్ పట్నాయక్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక



సమావేశాన్ని ఉద్దేశించి నవజ్యోత్ పట్నాయక్ తెలంగాణ రాష్ట్రంలో టిపిసిసి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు డిసిసి నూతన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుంది. కావున కాంగ్రెస్ పార్టీలో ఉన్న పలువురు గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న వారు డిసిసి అధ్యక్షులు ఆశిస్తూ ఉంటారు. ఒక జిల్లాకి పార్టీలో ఎంతో క్రియాశీలకమైన పాత్ర పోషించేది డిసిసి అధ్యక్షులే, అలాంటి డిసిసి అధ్యక్షులు కావాలనుకునే వారికి పార్టీకి సంబంధించిన కార్యాచరణ వివరించడం జరిగింది. డిసిసి అధ్యక్ష పదవి అనేది కాంగ్రెస్ పార్టీలో ఎంతో గౌరవప్రదమైన స్థానం. ఎవరైతే జిల్లాలలో ఆసక్తి కలవారు ఉంటారో వారి నుంచి డిసిసి అధ్యక్ష పదవికి అప్లికేషన్ తీసుకోవడం జరిగింది. తీసుకున్న ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించి తర్వాత పార్టీ తీసుకుని నిర్ణయాన్ని ఏకభవిస్తూ పార్టీ అభివృద్ధికి పార్టీలో నాయకుల అభివృద్ధికి కృషి చేయాలని చెప్పటం జరిగింది.ఎన్నికైన డిసిసి అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరినీ చిన్న పెద్ద తేడా లేకుండా సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరిను గౌరవించుకుంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆదేశిస్తున్నారని ఏఐసీసీ పరిశీలకులు నవజ్యోత్ పట్నాయక్ తెలియజేయడం జరిగింది. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకున్నా స్వాతంత్ర్య అభ్యర్థిగా గెలిచి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుతున్న దొంతి మాధవరెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం ఎన్నికల జరపడం శుభ పరిణామమని, ప్రతీ నాయకుడు తమ అభిప్రాయం తెలిపే అవకాశం దొరుకుతుందని అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆపద్బాంధవుడు యువ నాయకుడు ఓడితల ప్రణవ్ - మౌటం కుమారస్వామి

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( అక్టోబర్ 19 )





హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో ఇటీవల ఉప్పల్ గ్రామానికి చెందిన వ్యక్తి గుడెల్లి అంజి, మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన ఇనుగాల లచ్చమ్మ మృతుల కుటుంబాలకు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబాలను పరామర్శించి 50 కేజీ రైస్ తో పాటు 5 వ్లేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మౌటం కుమారస్వామి మాట్లాడుతూ మృతుల నిరుపేద కుటుంబాలకు అండగా యువ నాయకుడు ప్రణవ్ బాబు అండగా నిలబడుతూ ఆర్థిక సాయం అందిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాట్ల రమేష్, పుల్ల శోభన్, ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండెద్దుల నాగరాజు, పూసల గణేష్ మిల్కూరి రాజు అంకుశావళి, చంద్రమౌళి, ఇనగాల బిక్షపతి, బండి రాజేష్, చ0 దబోయిన రాజు, గడ్డం రాజేష్, ఎరుకల సాయి, దువ్వ ప్రభాకర్, ఇనుగాల కాళీ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



వెలుగుల పండుగ దీపావళి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు కరాటే వేణు. ఈ సందర్భంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ “దీపావళి పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఈ రోజు ప్రతి మనిషి మనసులోని అంధకారాన్ని తొలగించి వెలుగును నింపుకునే రోజు. అందరూ సంతోషంగా, ఆనందంగా, ఐక్యతతో దీపావళిని జరుపుకోవాలి. ఈ పండుగ వెలుగులు ప్రతి ఇంటికి సంతోషం, శాంతి, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నాను,” అని తెలిపారు. దీపావళి సందర్భంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధుమిత్రులు మరియు పొరుగు వారితో కలిసి ఆనందాన్ని పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దీపావళి మనలోని చెడు ఆలోచనలను తొలగించి, మంచి మార్గంలో నడిపించే పండుగగా గుర్తుచేశారు. వెలుగుల పండుగ దీపావళి మీ జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, సంతోషం, ఐశ్వర్యం నింపాలని నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు ఆకాంక్షించారు.

# కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ లో మరో సన్మానం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ అక్టోబర్ నెలలో నిర్వహించిన దసరా మరియు దీపావళి కాంటెస్ట్ లలో అన్ని విభాగాల్లో అర్హత సాధించడమే కాకుండా, అతి తక్కువ సమయంలో అతి ఎక్కువ బిజినెస్ సాధించినందుకు కేర్ బ్రాంచ్ మేనేజర్ మైలవరపు శ్రీకాంత్, డెవలప్మెంట్ ఆఫీసర్ దిగుంట్ల వెంకటేశ్వర్లు తో కలిసి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. పిల్లల భవిష్యత్తు కోసం సెక్యూర్ చైల్డ్ పాలసీ ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మైలవరపు శ్రీకాంత్ మాట్లాడుతూ, “సెక్యూర్ చైల్డ్” పాలసీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని తెలిపారు. ఈ పాలసీ కింద, పాలసీదారు అనుకోని ప్రమాదం వలన మరణించినా, పూర్తిగా లేదా పాక్షికంగా వైకల్యం చెందినా, కొన్ని వారాలు మంచానికి పరిమితమైనా 30 లక్షల నుండి 3 కోట్ల రూపాయల వరకు, పాలసీ రకాన్ని అనుసరించి క్లెయిమ్ అందుతుంది. ఈ పాలసీ ప్రత్యేకత ఏమిటంటే, ప్రమాదం వలన తాత్కాలిక వైకల్యం వచ్చినా ప్రతి వారం క్లెయిమ్ ఇవ్వబడుతుంది. ఒక్కసారి ప్రీమియం చెల్లిస్తే 5 సంవత్సరాలపాటు మళ్లీ చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం ?25,000 నుండి ప్రారంభమయ్యే ప్రీమియం సౌకర్యం లభ్యమవుతుంది. మైలవరపు శ్రీకాంత్ మాట్లాడుతూ “ప్రతి పెళ్లైన వ్యక్తి ఈ పాలసీ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇది మీ కుటుంబానికి, పిల్లలకు భవిష్యత్తులో ఆర్థిక రక్షణనిస్తుంది,” అన్నారు. కేర్ సుప్రీం పాలసీపై ప్రజాఆదరణ డెవలప్మెంట్ ఆఫీసర్ దిగుంట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ అందిస్తున్న కేర్ సుప్రీం పాలసీకి విస్తృతమైన ప్రజా ఆదరణ లభిస్తున్నదని తెలిపారు. ఆరోగ్య భీమా ప్రతి ఒక్కరికి తప్పనిసరి కావాలని “ఒక్క పాలసీ మన కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పిస్తుంది” అని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్, డెవలప్మెంట్ ఆఫీసర్తో పాటు కేర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి దివ్యాంగుల మానసిక వికలాంగుల కేంద్రంలో వైభవంగా కరాటే వేణు శైలజ దంపతుల పెళ్లిరోజు వేడుక

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





స్థానిక సహకార నగర్‌లోని గాయత్రి మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం లో కరాటే వేణు-శైలజ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దంపతులు మానసిక వికలాంగుల పిల్లలతో కలిసి కేకు కట్ చేసి, వారికి మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పిల్లలతో కలిసి పాటలు పాడుతూ, నవ్వులు పంచుకుంటూ, ఆ క్షణాలను మరపురాని వేడుకగా మార్చారు. మానవతా మూర్తులుగా నిలిచిన వేణు-శైలజ దంపతులు కేవలం కుటుంబస్థాయి వేడుకగా కాకుండా, ఆ ఆనందాన్ని దివ్యాంగ పిల్లలతో పంచుకోవడం ద్వారా కరాటే వేణు-శైలజ దంపతులు మానవతా దృక్పథాన్ని ప్రతిబింబించారు. వారి ఈ వినూత్న ఆలోచనకు సెంటర్ సిబ్బంది, పిల్లలు హర్షం వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల పిల్లలతో ఆనందవాతావరణం కార్యక్రమంలో పిల్లలు సంతోషంగా నృత్యాలు చేసి, కరాటే వేణు దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా కరాటే వేణు మాట్లాడుతూ “ఈ పిల్లలతో కలిసి మా పెళ్లిరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. వారిలో ఆనందాన్ని చూడటం మా జీవితానికి నిజమైన తృప్తి,” అని అన్నారు. పిల్లలతో ప్రేమ పంచుకోవడం సమాజానికి ఆదర్శం గాయత్రి మానసిక వికలాంగుల కేంద్రం ప్రతినిధులు మాట్లాడుతూ “కరాటే వేణు-శైలజ దంపతుల వంటి మానవతా మూర్తులు సమాజంలో మరింత మంది ఆదర్శంగా నిలుస్తున్నారు. వారు పిల్లలతో గడిపిన సమయం, పంచుకున్న ఆనందం అందరికీ ప్రేరణ,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి సంస్థ సభ్యులు, సిబ్బంది, స్థానికులు పాల్గొని దంపతులను అభినందించారు. పెళ్లిరోజు వేడుకను ఆ పిల్లలతో పంచుకోవడం ద్వారా వేణు-శైలజ దంపతులు “సేవే మాధవ సేవ” అనే మాటకు అర్థం చేకూర్చారు. పిల్లల నవ్వుల్లో తమ ఆనందాన్ని చూసిన వేణు-శైలజ దంపతులు గాయత్రి సెంటర్ వేడుకలు హర్షాతిరేకంగా ముగిశాయి.

# కళాకారుడికి సత్కారం

-గుంటీ పిచ్చయ్య ను వరించిన తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డ్
-పొంగులేటి చేతుల మీదుగా అవార్డు
-ఘనంగా సత్కరించిన పాలకీడు విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్

మఠంపల్లి ,అక్టోబర్ 18 ( తెలంగాణ పత్రిక )



తానోక నట సార్వభౌముడు సాధారణ నటుడుగా కనిపిస్తూ విశ్వరూపం చూపిస్తూ ఎన్టీఆర్ హావుభావాలను అలఒకగా పలికించగలిగే వ్యక్తి గా, వివిధ రకాల పాత్రలు పోషించి కళారంగానికి తాను ఒక ముద్దు బిడ్డగా పేరు ప్రఖ్యాతలు తెస్తున్న కళాకారుడు ,నిగర్వి ,కళాప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య,కళా రంగానికి చేస్తున్న సేవకు గాను హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ కోటర్స్ నందు అక్టోబర్ 13న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డ్ అందుకున్న డాక్టర్ గుంటి పిచ్చయ్యను టీజీస్పడీసీల్ పాలకీడు విద్యుత్ అధికారి ఏ ఈ పందిరి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందించారు, గుంటి పిచ్చయ్య వివిధ రంగాలలో తన ప్రతిభ పాటలను చూపిస్తూ ఎన్నో అవార్డులు దక్కించుకొని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డు తీసుకోవడం పట్ల శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అమృత శ్రీ వర్షిని ఈవెంట్స్ సంస్థ అధ్యక్షులు గాయకులు డాక్టర్ పి కొండలరావు, ప్రముఖ కవి, రచయిత మిమిక్రీ కళాకారులు జి లక్ష్మణ్ కుమార్, ఎస్ ఆర్ సెవెన్ టీవీ సీఈవో శర్వానన్, తదితరులు అభినందించారు.

## కేపీఎల్-2 కొడిమ్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజయవంతంగా ముగిసింది

కొడిమ్యాల అక్టోబర్ 19. తెలంగాణ పత్రిక.





కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కీర్తిశేషులు మేన్నేని ప్రేమలత. మురళీధర్ రావు స్మారకార్థంగా తేదీ: 21-09-2025 నుండి 01-10-2025 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో, నిర్వహించిన కేపీఎల్-2 క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 ఫ్రాంచైజీ టీములు పాల్గొన్నాయి.విజేతల వివరాలు 1వ స్థానం: రాయల్ సూపర్ కింగ్స్ (గోల్కొండ రాజు టీం) - రూ. 22,222. రెండవ స్థానం పిడుగు అనిల్ రెడ్డి టీం - రూ. 11,111.మూడవ స్థానం:బి ఆర్ ఎస్.కె సి ఆర్. (గడ్డం లక్ష్మారెడ్డి టీం) - రూ. 5,555.నాలుగవ స్థానం: ఛత్రపతి శివాజీ వారియర్స్ (బండారి సురేష్ టీం)-రూ. 3,333. మొత్తం బహుమతుల విలువ.కప్పులు విలువ. రూ. 50,000 ఈ ప్రైజ్ రూపాయలని మెయిన్ స్పాన్సర్లు అయిన సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగ రావు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ, "యువత క్రీడలపై దృష్టి పెడితే శారీరక. మానసిక అభివృద్ధి జరగుతుంది. ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చు," అని పేర్కొన్నారు.ప్రముఖ నిర్వాహకులు.మోహనచారి, లక్ష్మణ్, సురేందర్ రెడ్డి, దేవిడ్ సన్, రాకేష్, మహేష్, నాగార్జున, శేఖర్, హుజు తదితరులు టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌కు మంచి ప్రజాదరణ లభించింది యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇది మైలురాయిగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

-మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.
-పంచాయతీ కార్మికుల ను పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలి.
-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి.

ములకలపల్లి అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక:






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ములకలపల్లి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రము లో ని రాయల్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 4 వ జిల్లా మహా సభలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు చిక్కుల శ్రీను జెండా ఎగురవేసి మహాసభలను ప్రారంభించారు. ఈ మహా సభలో అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు గ్రామ పంచాయతీ కార్మికుల కు ఎన్నికల ముందు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాగ్దానాలు అన్ని విస్మరించి పంచాయతీ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని,ప్రజా పాలన ప్రభుత్వం లో కార్మికులు పస్తులు ఉండాలానని పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరిని పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల పై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24 వ తేదీన గార్ల మండలం లో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, దమ్మపేట మండల కన్వీనర్ రఘు,చిక్కుల శ్రీను,యాదగిరి వెంకటప్పయ్య, గంటా శ్రీనివాసరావు,పోడియం వినోద్,సోడెం కన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ మణుగూరు వాస్తవ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు లక్ష్మీ, దంపతుల కుమారుడు,దోసపాటి కళ్యాణ్ కల్కి, మనీష,ల వివాహ రిసెప్షన్ పాల్వంచ,సుగుణ గార్డెన్స్, లో జరిగింది. ఈ కార్యక్రమంలో,కొత్వాల, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాత పాల్వంచకు చెందిన మహమ్మద్ హబీబ్(లేటు), కుమార్తె వివాహము లండన్ లో ఉంటున్న ములుగు జిల్లా నివాసితో పాల్వంచ షాది ఖానా, లో జరిగింది. ఈ కార్యక్రమంలో,కొత్వాల,పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. షాది ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్,సందు ప్రభాకర్,ఎస్కె రహమాన్,ఎండి షబ్బీర్,ఎండి కుర్షీద్,ఎండి రఫీ,కాజామియా తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా,

-గుడివాడ సీతారామరాజు ( రాము).

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెం సన్యాసి బస్తి వాస్తవ్యుడైన గుడివాడ సీతారామరాజు( రాము) ను కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరాల రవికుమార్, నియామక పత్రం అందజేశారు అని తెలిపారు. ఈ సందర్భంగా గుడివాడ సీతారామరాజు(రాము) మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడివాడ రామ్ లక్ష్మణ్,వారసుడిగా రాజకీయాలలోకి వచ్చిన తనకు, దళిత వర్గాలకు తన వంతు సేవ చేయడానికి, ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వానికి ఎప్పుడు విధేయుడిగా, రుణపడి ఉంటానని తెలియజేశారు.



## దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

## గర్భిణీకి రక్తదానం చేసిన నవీన్ రెడ్డి

కామారెడ్డి ,అక్టోబర్ 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




రక్తం పొలంలో పండేది కాదు రక్తం తయారు చేసేది కాదు రక్తం మానవత్వంతో మరొక మనిషికి రక్తం పంచడమే రక్తదానం కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నమితఅనే గర్భిణీకి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఏ నెగటివ్రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన రాజంపేట మండల కేంద్రానికి చెందిన నవీన్ రెడ్డి సహకారంతో వారికీ కావాల్సిన ఏ నెగెటివ్రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికైనా ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే 9848687025,9666620006నంబర్ లను సంప్రదించగలరు అని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషోర్,రాజిరెడ్డి మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి



నంగునూరు, అక్టోబర్ 19(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వం మద్దతు ధర పెంచినందున రైతులు తమ ధాన్యాలు కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని పాలమాకుల పీ ఏ సీ ఎస్ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి, నర్మెట్ట, మైసంపల్లి గ్రామాలలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని అమ్ముకోవాలని చెప్పారు. ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలుకి రూ. 2,389లు, బీ గ్రేడ్ ధాన్యం ధర రూ. 2,369లు రైతులకు చెల్లిస్తారని చెప్పారు. కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన మిల్లర్ల యజమాన్యంతో దిగుమతి విషయం మాట్లాడినట్లు చెప్పారు. దీపావళి తర్వాత ఒకటి రెండు రోజుల తర్వాత దిగుమతి చేసుకుంటామని మిల్లర్లు తెలిపారని చెప్పారు. రెండు రోజులలో కాటాలు ప్రారంభించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. లారీల విషయంలో గానీ, దిగుమతి విషయంలో గానీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏవైనా ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, రైతులు, హమాలీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల కుటుంబాన్ని పరామర్శించిన ఆదర్శ్ రెడ్డి

-మాజీ స్పీకర్ మధుసూదన చారి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి మాజీ స్పీకర్ మధుసూదన చారితో కలిసి చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఇటీవల మరణించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి ఎర్రోళ్ల విజ్జయ్య దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి, విజ్జయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెబుతూ, ఎర్రోళ్ల కుటుంబం సామాజిక సేవలో విశిష్టమైన స్థానం సంపాదించిందని, వారి సేవలు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం జడ్పీటీసీ బాల్ రెడ్డి, గుమ్మడిదల బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్వీ కోఆర్డినేటర్ కృష్ణకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్



## సంగారెడ్డి కాల్చుకున్నానే పీకుతున్న టపాకుల ధరలు?

సంగారెడ్డి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



ఉమ్మడి మెదక్ సంగారెడ్డి జిల్లాలో దీపావళి టపాకుల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. జీఎస్టీ, కెమికల్స్ ధరలు తగ్గిన, తవాకుల ధరలు మాత్రం తగ్గలేదు గతంతో పోలిస్తే కాకర పుల్లలు ధరలు కూడా భారీగా పెరిగాయి ఒక్కో పుల్లా ప్యాకెట్ ధర 30 నుంచి 100 వరకు పలుకుతుంది. చిచ్చుబుడులు లక్ష్మి సుత్తి పంపులు వంటి ఇతర టపాకాయల ధరలు కూడా అధికంగానే ఉన్నాయి. ఏ టపాసులు కొన్న 100 లోపల ఏవి రాకుండా ఉన్నాయి కాబట్టి సామాన్యులు కొనే పరిస్థితి లేకుండా తపాకాయలు ప్రజలు కాల్చకుండానే పేలుతున్నటువంటి విషయం అందరు గమనించాలి. ప్రజల్లో ఉన్నటువంటి దీపావళి పండుగను టపాసులు కాల్చకుండానే పేలుతున్నటువంటి ధరలను మండిపోతూ టపాకాయలు కోరడమే సామాన్యులు బందు పెట్టడం జరిగినది.

## ఆర్టిస్ట్ రాజుని అన్నివిధాలా ఆదుకుంటాం

మునగాల - ప్రతినిధి, అక్టోబర్ 19, తెలంగాణ పత్రిక



మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఆర్టిస్ట్ సరికొండ రాజు ని అన్నివిధాలా ఆదుకుంటామని మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఆదివారం విలాసకవి అనంతమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాజుని పరామర్శించారు. గతంలో జిల్లాలో ఉత్తమ ఆర్టిస్టుగా ఎన్నో అవార్డులు పొంది గత పది సంవత్సరాల నుంచి పక్షవాతం వ్యాధి తో బాధపడుతూ ఉండటం ఎంతో బాధాకరవిషయం అన్నారు. అతనికి తల్లిలేనప్పటికీ చిన్నమ్మ ఇన్నిరోజులు రక్షణ కల్పించి నేడు రాజుని ఆదుకునే రక్షణ లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. రాజుకి అన్నివిధాలా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సరికొండ హనుమంతరాజు, పందిరి బ్రహ్మ రెడ్డి, నాగిరెడ్డి విజయమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సమీక్ష సమావేశం



కొడిమ్యాల, అక్టోబర్ 19: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సమీక్ష సమావేశం ఇవాళ నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా సహకార శాఖ అధికారి మనోజ్ కుమార్ అధ్యక్షత నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టర్ మల్లేశం, పూడూరు, తిరుమలాపూర్ సహకార సంఘాల కార్యదర్శులు, సిబ్బంది, సెంట్రల్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## నాయుడుపేట వాసి అత్యవసర వైద్య చికిత్సకు ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



హైదరాబాద్: ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేటకు చెందిన మేడికొండ బాలస్వామి కుమారుడు ఫ్రాన్సిస్ అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) నుంచి చెక్కు మంజూరైంది. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతూ.. ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డి ని కలిసి బాధిత కుటుంబ సభ్యులు విన్నవించగా వెంటనే ఎంపీ రఘురాం రెడ్డి స్పందించి.. హైదరాబాద్ లోని నిమ్స్ లో అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షలు మంజూరు చేయించి.. బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో చెక్ అందజేశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘన స్వాగతం పలికిన గీతా మందిరం భక్తులు

సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 19, తెలంగాణ పత్రిక



ధర్మ విజయ యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు వేంచేసిన. తెలంగాణ లో శృంగేరి జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారీ కి ఘన స్వాగతం పలికిన గురువు శ్రీ రాచర్ల రఘురామ శర్మ గారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో గీతా మందిరం వద్ద స్వామివారికి ఘన స్వాగతం తెలిపారు. రఘురాముల శర్మ మాట్లాడుతూ శృంగేరి పీఠాధిపతులు మన గొల్లపెల్లి గీతా మందిరం వద్ద ఆగి భక్తులకు ఆశీర్వచనం ఇచ్చిన సందర్భంగా మన ప్రాంతవాసులు పూర్వజన్మలో చేసుకున్న సుకృతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా మందిరం సభ్యులు మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలు ఘనంగా ప్రారంభం

-కార్మిక వర్గ సమస్యలపై భవిష్యత్తులో పోరాటానికి మహాసభ పునాది.

-మహాసభ ప్రారంభ సూచికగా

-సిఐటి జెండాను ఆవిష్కరించిన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు

-మహాసభలను ప్రారంభించిన సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు

సదాశివపేట,అక్టోబర్ 19,(తెలంగాణ పత్రిక )






సదాశివపేట పట్టణంలో ఆదివారం నాడు సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ప్రారంభించారు . ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాలు ఉధృతంగా జరుగుతున్నాయన్నారు పెట్టుబడుతారు విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భంలో ఈ మహాసభ జరుగుతుంది. ఈ దేశంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది సమ్మె నిర్వహించడం జరిగింది అన్నారు. కార్మిక హక్కుల సమస్యలపై రాజు లేని పోరాటాలు సిఐటి సంఘం నిర్వహిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ౦ తల్లిదండ్రులను చూసుకోని కొడుకుల జీతాల్లో కోత విధిస్తామని సీఎం చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా మరియు బాధ్యతారహితంగా ఉన్నాయని పేర్కొన్నారు. “ఇలాంటి ఆలోచనలు సీఎం బుర్రలో తడుతున్నాయి. తల్లిదండ్రులను పిల్లలు ప్రేమతో చూసుకోవడం మన సంస్కృతిలో సహజం. దీన్ని చట్టపరంగా జీతం కోసమే బలవంతం చేయాలన్న ఆలోచన అసంబద్ధం,” అని విమర్శించారు. వీరయ్య మాట్లాడుతూ, “ప్రపంచంలోని సోషలిస్టు దేశాల్లో రిటైర్ అయిన పౌరుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుంది. ఎర్రజెండా నీడలో నడిచే దేశాలలో వృద్ధుల సంరక్షణకు పూర్తి అండదండగా ప్రభుత్వం ఉంటుంది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి కాపిటలిస్టు దేశాలు కూడా తమ పౌరులకు ప్రోత్సాహకాలు, పెన్షన్ సౌకర్యాలు అందిస్తాయి ౦ కాని ఎక్కడా జీతాల కోతలు పెట్టడం వంటి చర్యలు ఉండవు,” అని గుర్తుచేశారు. తదుపరి మాట్లాడుతూ, “ఇలాంటి ఆలోచనలను ఎవరు ముఖ్యమంత్రికి సూచించారో అర్థం కావడం లేదు! ఎవరో చెబితే పాలకులకు అవే ఇష్టమైపోతున్నాయి. ఇది విడ్డూరమైన, అర్థరహితమైన ఆలోచన. ప్రజల సమస్యలు, వృద్ధుల బాధ్యతలు ౦ ఇవన్నీ సమాజం మరియు ప్రభుత్వ బాధ్యతగానే చూడాలి,” అని హెచ్చరించారు. అలాగే గత 20 ఏళ్లుగా కనీస వేతనం సవరించలేదని, అదే సమయంలో ధరలు పెరిగిపోతున్నాయని ఆయన గుర్తు చేశారు. “ఇప్పటి యాజమాన్యాలు ఇస్తున్న వేతనాలు కుటుంబ పోషణకు సరిపోవడం లేదు. కార్మికుల పిల్లల విద్య, వైద్యం, తల్లిదండ్రుల సంరక్షణ వంటి బాధ్యతలు తీవ్రమైన భారమయ్యాయి,” అని ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గం జీవించాలంటే కనీస వేతనం ?26,000 కంటే తక్కువ ఉండకూడదు. పాలకులకు నిజంగా సామాజిక బాధ్యత ఉంటే కార్మికుల పక్షాన నిలబడి వెంటనే చర్యలు తీసుకోవాలి,” అని వీరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ సిఐటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశం సాయిలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పాండురంగారెడ్డి బాగారెడ్డి మాణిక్యం జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మహిపాల్ నాగేశ్వరరావు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## దీపావళి వెలుగులు జిల్లా ప్రజల జీవితాల్లో ఆనందం నింపాలి : కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

టపాసుల దుకాణదారులు అన్ని భద్రతా చర్యలు పాటించాలి – కలెక్టర్ సూచనలు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ వెలుగులు ప్రతి ఇంటిలో ఆనందం నింపాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు దీపావళి పండుగను ఉత్సాహంగా జరుపుకుంటూ, అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. టపాసులు విక్రయించే దుకాణదారులు ప్రభుత్వ



అనుమతులు పొందిన నాణ్యమైన పటాకులు మాత్రమే అమ్మాలని, సరసమైన ధరలకు వినియోగదారులకు అందించాలన్నారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని కలెక్టర్ సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, కాటన్ దుస్తులు ధరించడం సురక్షితమని కలెక్టర్ తెలిపారు. పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గరికి వెళ్లకూడదని, అలాగే పర్యావరణహిత పటాకులను వినియోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని అన్నారు. అగ్ని ప్రమాదాలు లేదా గాయాలు సంభవించిన సందర్భంలో వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో టోల్‌ఫ్రీ నంబర్ 101 కు సమాచారమివ్వాలని సూచించారు. శాంతి, భద్రత, ఆనందాలతో కూడిన దీపావళి పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.

## ఆదివాసీల ఆత్మగౌరవ జెండా: కొలంగూడలో కొమురం సూరు 28వ వర్ధంతి

-పోరాట స్ఫూర్తితోనే అభివృద్ధి – ఐటీడీఏ పీవో పిలుపు

తెలంగాణ పత్రిక మంచిర్యాల ఆర్సి జితేందర్ అక్టోబర్ 19:





కొలాం తెగ ఆత్మగౌరవ పోరాట పతాకను సగర్వంగా ఎగురవేసిన వీరరత్న యోధుడు కొమురం సూరు 28వ వర్ధంతి వేడుకలు ఉట్నూర్ మండలంలోని కొలంగూడ గ్రామంలో అత్యంత ఘనంగా, సంప్రదాయబద్ధంగా జరిగాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలైన ఆదిలాబాద్, నిర్మల్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల ప్రాంతాల నుండి వచ్చిన కొలాం తెగ నాయకులు, కార్యకర్తలు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరై తమ వీరునికి నివాళు లర్పించారు. విద్య, వైద్యమే ఆయుధం: ఐటీడీఏ పీవో సందేశం ?కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి (పీవో) మేడం మాట్లాడుతూ.. కొమురం సూరు ఆశయ సాధనకు కొలాం పి.వి.టి.జి. సమాజం విద్య, వైద్యం, శిక్షణ రంగాలలో ముందుండాలని పిలుపునిచ్చారు. “వీర యోధులు పోరాడి సాధించిన స్ఫూర్తిని అభివృద్ధికి మార్చుకోవాలి” అని ఆమె ఉద్ఘాటించారు. జన్ మన్ కార్యక్రమం సహా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, పి.వి.టి.జి. నిధులను సక్రమంగా వినియోగించి, తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక వసతులు లేని గ్రామాల్లో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల ఆచారాలు, సంస్కృతి, డోలు, డప్పు వంటి సాంప్రదాయ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని గుర్తు చేశారు. కొమురం భీంకు కుడిభుజంగా నిలిచి 1985లో బ్రిటిష్ గెరిల్లా సైన్యంతో పోరాడిన కొమురం సూరు వర్ధంతిని నిర్వహించడం చారిత్రక ఘట్టమని తెలిపారు. సాంస్కృతిక వారసత్వాన్ని సజీవంగా ఉంచాలి: కొలాం సంఘం రాష్ట్ర కొలాం సంఘం అధ్యక్షుడు కొడప సోనేరావు మాట్లాడుతూ.. తరతరాల సంస్కృతి, సంప్రదాయాలను, కళారూపాలను పరిరక్షించుకోవాలని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలతో పాటు కళాకారుల సందడితో సభలు కొనసాగాలని, గ్రామాల్లో ఐక్యత కోసం కళాకారులకు ప్రత్యేక గౌరవం ఇవ్వాలని కోరారు. కళాకారులకు ఉపాధి కల్పన: ముఖ్య డిమాండ్ ఆదిమ కొలాం సంస్కృతిక కళాకారుల సంఘం అధ్యక్షుడు కోవ భీంరావ్ మాట్లాడుతూ.. పి.వి.టి.జి. కొలాం కళాకారుల సంఘంలోని 25 మంది సభ్యులందరికీ ఐటీడీఏల ద్వారా రెగ్యులర్ ఉపాధి కల్పించాలని ఐటీడీఏ పీవోను కోరారు. అలాగే, పి.వి.టి.జి. ఐక్యవేదిక సమితి సంస్కృతిక కార్యదర్శి సిడం భీంరావ్ మాట్లాడుతూ.. ఆటలు, పాటల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావాలని, కొమురం సూరు, వెడమ రాము, చెంచు లక్ష్మి వంటి యోధుల ఆశయాల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో కుమారం ఈశ్వరిబాయితో పాటు కార్యనిర్వహకులు సిడం భీంరావ్, ఆత్రం బాపురావు, కుమురం రాజు, గ్రామ పటేళ్లు, పెద్దలు, కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కారు ఢీకొని ముగ్గురు మృతి

-క్షణాల్లో కుటుంబాన్ని కోల్పోయిన బంధువులు

వాంకిడి/ఆసిఫాబాద్ అక్టోబర్ 19 (తెలంగాణ పత్రిక):-

కారు డ్రైవర్ అతివేగం వలన పండుగ రోజున జరిగిన రోడ్డుప్రమాదం తో ముగ్గురి నిండు ప్రాణాలను బలిగొంది. వాంకిడి మండలానికి బెండార గ్రామానికి చెందిన జగన్ (27), ఆయన అక్క అనసూయ (32), మేనల్లుడు ప్రజ్ఞశీల్ (4) తో కలిసి కాగజ్ నగర్ మండలం వంజీరి గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా, మోతుగూడ శివారులో వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురూ అక్కడికక్కడే మృతిచెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం అతడు ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కారుని నడిపిన డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే ఈ విషాదానికి



కారణమని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీపావళి రోజే ఈ ఘటన జరగడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఒక్క కుటుంబాన్ని క్షణాల్లో కోల్పోయిన ఘటన గ్రామస్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

## మద్యం మత్తులో చెరువులో పడి యువకుడి మృతి

మోతె అక్టోబర్ 19 తెలంగాణ పత్రిక

మద్యం మత్తులో చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని మామిళ్ళ గూడెం లో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మామిళ్ళ గూడెం కు చెందిన జులకంటి సురేష్ రెడ్డి వయస్సు 33 ఆదివారం ఉదయం సుమారు 5గంటల సమయం లో కాల కృత్యల నిమిత్తం చెరువు వద్దకు వెళ్లి తాగిన మత్తులో చెరువు పడి మృతి చెందాగా అటుగా వెళ్లిన గ్రామస్థులకు కనిపించడం తో కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగ మృతుని తండ్రి జులకంటి ఉప్పయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టమ్ నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు హెడ్ కాన్సిటేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

